# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ – జనశ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారీగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 27, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -26- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## కొచ్చి తీరంలో మునిగిన నౌక... కంటైనర్లలో ప్రమాదకర కెమికల్స్!



- కేరళ తీరానికి దగ్గర్లో లైబీరియా భారీ నౌక పూర్తిగా మునక
- 640 కంటైనర్లలో ప్రమాదకర రసాయనాలు, భారీగా ఇంధనం
- సముద్ర జలాలు కలుషితమయ్యే ప్రమాదంతో కొచ్చి తీరంలో హై అలర్ట్
- ఇంధనం, కంటైనర్లు తీరం వైపు వస్తే తాకొద్దని ప్రజలకు హెచ్చరిక
- నౌకలోని 24 మంది సిబ్బందిని సురక్షితంగా కాపాడిన కోస్ట్ గార్డ్
- ఆయిల్ స్పిల్ మ్యాపింగ్‌తో పరిస్థితిని అంచనా వేస్తున్న అధికారులు

న్యూఢిల్లీ : లైబీరియా దేశానికి చెందిన ఓ భారీ సరకు రవాణా నౌక కేరళ సముద్ర తీరానికి సమీపంలో పూర్తిగా నీట మునిగిపోయింది. ఈ ఘటనతో సముద్ర జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. భారత తీర రక్షక దళం (ఐసీజీ) ఈ విషయాన్ని ధృవీకరించింది. ప్రమాద సమయంలో నౌకలో ఉన్న సిబ్బందిని సురక్షితంగా కాపాడారు. మిగతా.. 2లో

## "ఉగ్రవాద నాయకుడు" యూనస్..
## బంగ్లాదేశ్‌ని అమెరికాకు అమ్మేస్తున్నాడు..



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా, తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్‌పై విరుచుకుపడ్డారు. ఆయన బంగ్లాదేశ్‌ని అమెరికాకు అమ్మేస్తున్నారని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ నెలలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని సైన్యం పిలుపునిచ్చిన తర్వాత, తాను రాజీనామా చేస్తానని యూనస్ బెదిరించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మహ్మద్ యూనస్ తీవ్రవాద గ్రూపుల మద్దతుతో పరిపాలన చేస్తున్నారని షేక్ హసీనా ఆరోపించారు. ఇటీవల తన పార్టీ అవామీ లీగ్‌పై నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. దీనిని రాజ్యాంగ విరుద్ధమని అభివర్ణించారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు, తన తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ గుర్తు చేసుకుంటూ.. మిగతా.. 2లో

# మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ ఆరోపణలపై విచారణ చేపట్టాలి

మిస్ వరల్డ్-2025 పోటీల్లో మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీకి జరిగిన అవమానం తనను తీవ్రంగా బాధించిందని బీఆర్ఎస్

- మిస్ వరల్డ్-2025 పోటీల్లో మిల్లా మ్యాగీకి జరిగిన అవమానం తనను బాధించిందన్న కేటీఆర్
- ఇలాంటి వేదికలపై ఎదుర్కొన్న అనుభవాలను చెప్పేందుకు ఎంతో ధైర్యం కావాలని వ్యాఖ్య
- తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉందన్న బీఆర్ఎస్ నేత
- ఇలాంటి గడ్డపై ఓ మహిళకు అవమానకర పరిస్థితులు ఎదురుకావడం పట్ల ఆవేదన




హైదరాబాద్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ పరువును, భారతదేశ ప్రతిష్ఠను మంటగలిపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్-2025 పోటీల్లో మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీకి ... మిగతా.. 2లో

## ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్.. జూన్ 2న కీలక ప్రకటనలు!


2లో

- జూన్ 2 ఆవిర్భావ దినోత్సవాన సీఎం ప్రకటన చేసే అవకాశం
- పెండింగ్‌లో ఉన్న ఒక డీఏ విడుదలపై సర్కార్ యోచన
- ఇతర బకాయిలు, రిటైర్మెంట్ ప్రయోజనాల చెల్లింపునకు కూడా ప్రణాళిక
- ఉద్యోగుల కోసం కొత్త ఆరోగ్య పథకం ప్రకటనపై చర్చ
- ఉన్నతాధికారుల కమిటీ నివేదిక సీఎంకు త్వరలో సమర్పణ

## మన్‌కీ బాత్ ద్వారా ప్రధాని మోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారు


2

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్ ద్వారా ప్రజలకు చాలా అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలో ఇలాంటి కార్యక్రమం ఎవరూ చేపట్టలేదని అన్నారు. మిగతా.. 2లో

## పాకిస్థాన్ ఒక విఫల రాజ్యం.. అది ఉగ్రవాదానికి అడ్డా..


2

- బహ్రెయిన్‌లో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌ను "విఫల రాజ్యం"గా అభివర్ణించిన ఒవైసీ
- ఉగ్రవాదానికి పాక్ ఊతమిస్తోందని, దాన్ని ఆపాలని డిమాండ్
- భారత్ సహనాన్ని తక్కువగా అంచనా వేయొద్దని పాక్‌కు గట్టి హెచ్చరిక
- బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని అఖిలపక్ష బృందంలో ఒవైసీ

## ఏపీలో జగన్, షర్మిల.. తెలంగాణలో కేటీఆర్, కవిత సీన్లు ఒక్కటే..!

2లో



అన్నలు వదిలిన బాణాలు..

అన్నల మీదికే చెల్లెలు గురిపెడుతున్నారు.

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు రసవత్తరంగా మారాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు రాష్ట్రాల్లో ఒకేలా సీన్లు రిపీట్ అవుతున్నాయన్నారు. తండ్రులు సంపాదించిన ఆస్తుల పంపకాల్లో, రాజకీయ పదవుల్లో పంపకాల్లో తేడాలున్నాయని.. అన్నలు వదిలిన బాణాలు.. అన్నల మీదికే చెల్లెలు గురిపెడుతున్నారన్నారు. ఏపీలో జగన్ పై చెల్లి, షర్మిల బాణం ఎక్కు పెడితే, తెలంగాణలో కేటీఆర్ పై కవిత గురి పెట్టిందని విమర్శించారు. తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడాని, ప్రజల అవసరాల కంటే, కుటుంబ అవసరాలే కీలకం అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

## ఎన్టీఆర్ నుండి చంద్రబాబు వరకు.. రాయలసీమకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు!



అమరావతి : ఎన్టీఆర్ నుండి చంద్రబాబు నాయుడు వరకు రాయలసీమకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు అని మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు . నాడు ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తరువాత మిగతా.. 2లో

## భారత్‌లో మళ్లీ కరోనా కేసులు.. అత్యధికంగా ఈ రాష్ట్రంలోనే నమోదు!



2లో

# ఆపరేషన్ సిందూర్ విజయం ప్రజలను ఎంతో ప్రభావితం చేసింది

ఆపరేషన్ సిందూర్ పై మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ ఆసక్తికర విషయాలు

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర అనే కార్యక్రమం ప్రారంభించింది
- ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త నమ్మకాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది
- ఆపరేషన్ సింధూర్ అంటే కేవలం ఒక సైనిక మిషన్ కాదని, అది మన సంకల్పం, ధైర్యానికి ప్రతీక అని, మారుతున్న భారత దేశ ముఖచిత్రం
- యోగాతో పాటు ఆయుర్వేదాన్ని మరింత అభివృద్ధి చేయవలసి ఉం
- వచ్చే నెల 21న జరిగే యోగా దినోత్సవాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని యోగా జీవన విధానాన్ని మారుస్తుం
- మావోయిస్ట్ ప్రభావిత గ్రామానికి తొలిసారిగా బస్సు
- ఇక ప్రధాని మోదీ గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా
- విశాఖపట్నంలో జరిగే 'యోగదినోత్సవం'లో పాల్గొనే అవకాశం తమకు లభిస్తోందని ప్రధాన మంత్రి వెల్లడి

2లో



న్యూఢిల్లీ : దేశం మాత్రమే కాదు ప్రపంచమంతా ఆపరేషన్ సిందూర్ గురించి ఆసక్తిగా చూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉగ్రవాదాన్నిఅంతం చేయడం దేశంలోని ప్రతిపౌరుడి సంకల్పమని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం సంఘటితమైందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు.

## జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!




న్యూఢిల్లీ : భారతదేశం తన సత్తా మరోమారు చాటింది. ప్రపంచంలోని అగ్ర దేశాలకు పోటీ ఇస్తూ భారత్ అన్ని రంగాలలోనూ దూసుకుపోతోంది. ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించింది. జపాన్ దేశాన్ని వెనక్కి నెట్టిన భారత్ ఇప్పుడు గర్వంగా అగ్రదేశాల చెంత నిలిచింది. 4ట్రిలియన్ డాలర్లకు భారత ఆర్థిక వ్యవస్థ నాలుగు ట్రిలియన్ డాలర్లకు భారత ఆర్థిక వ్యవస్థ చేరుకోవడం ప్రతి ఒక్కరికి సంతోషం కలిగిస్తుంది. ఇప్పటివరకు 4వ స్థానంలో ఉన్న జపాన్ ను వెనక్కి నెట్టి భారత్ ఆ స్థానాన్ని దక్కించుకొని నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవడం గర్వించదగ్గ అంశమని మిగతా.. 2లో

## ఏపీ రాజకీయాల్లో మరో సంచలనం.. విజయసాయి రెడ్డి టీడీపీ కీలక నేతతో నిజంగానే భేటీ అయ్యారా?


2లో

అమరావతి : రాష్ట్రంలో లిక్కర్ స్కామ్ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు జరుగుతోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని అధికారులు ప్రశ్నించారు. వారిలో విజయ సాయి రెడ్డి కూడా ఉన్నారు. అయితే.. ఆయన విచారణకు హాజరయ్యే ముందు టీడీపీ కీలక నేతతో భేటీ అయ్యారనే వార్త ఇప్పుడు సంచలనంగా మారింది. విల్లాలోకి వెళ్తున్న విజయసాయి రెడ్డి.. లిక్కర్ స్కామ్‌పై ప్రత్యేక మిగతా.. 2లో

## నేను ప్రభుత్వానికి అనుకూలంగా కాదు.. ప్రతిపక్షానికి పనిచేస్తున్నాను.. శశిథరూర్ స్పష్టీకరణ




- భారత్ సరిగ్గా అదే చేసినందుకు సంతోషంగా ఉంది
- తమకు యుద్ధం కంటే ఆర్థిక ప్రగతే ముఖ్యమన్న కాంగ్రెస్ నేత
- ఐదు దేశాల పర్యటనలో పార్లమెంటరీ బృందం
- 'ఆపరేషన్ సిందూర్' బృందానికి శశి థరూర్ సారథ్యం
- పాకిస్థాన్‌ను దెబ్బకొట్టాలని తానే వ్యాసం రాశానన్న థరూర్

న్యూఢిల్లీ : : ఉగ్రవాదం ప్రపంచానికి ఉన్న అతి పెద్ద సమస్య.. దీనిపై మనం ఐక్యంగా పోరాడాలని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ అన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# కొచ్చి తీరంలో మునిగిన నౌక... కంటైనర్లలో ప్రమాదకర కెమికల్స్!

మొదటి పేజి తరువాయి

కొచ్చి తీరానికి సుమారు 38 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎంఎస్‌సీ ఎల్సా-3 అనే పేరు గల ఈ 184 మీటర్ల పొడవైన నౌక తొలుత ఒక వైపునకు ఒరిగిపోయింది. ఆ సమయంలో కొన్ని కంటైనర్లు సముద్రంలో పడిపోయాయి. తాజాగా, నౌక పూర్తిగా సముద్రంలో మునిగిపోయిందని ఐసీజీ అధికారులు వెల్లడించారు. ఈ నౌకలో మొత్తం 640 కంటైనర్లు ఉన్నాయని, వీటిలో 13 కంటైనర్లలో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నట్లు గుర్తించారు. మరో 12 కంటైనర్లలో కాల్షియం కార్బైడ్ ఉండగా, మిగిలిన వాటితో పాటు నౌకలో 84.44 మెట్రిక్ టన్నుల డీజిల్, 367.1 మెట్రిక్ టన్నుల ఫర్నేస్ ఆయిల్ కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ రసాయనాలు, ఇంధనం సముద్రంలో కలిస్తే తీవ్ర పర్యావరణ నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో కొచ్చి తీరంలో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. సముద్రంలో తేలియాడుతున్న కంటైనర్లను గానీ, బయటకు వచ్చిన ఇంధనం గానీ తీరం వైపు కొట్టుకువస్తే వాటిని తాకవద్దని కేరళ విపత్తు నిర్వహణ సంస్థ ప్రజలను హెచ్చరించింది. సముద్ర జలాల్లో ఇంధనం ఎంతమేరకు వ్యాపించిందో తెలుసుకోవడానికి 'ఆయిల్ స్పిల్ మ్యాపింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్న విమానం నిరంతరం గగనతలంలో పర్యవేక్షిస్తోందని అధికారులు వివరించారు. విఝింజం పోర్టు నుంచి శుక్రవారం బయలుదేరిన ఈ నౌక, శనివారం మధ్యాహ్నానికి కొచ్చిన్ చేరుకోవాల్సి ఉంది. అయితే, మార్గమధ్యంలోనే ఈ దుర్ఘటన జరిగింది. నౌక సముద్రంలో మునగడాన్ని గమనించిన భారత తీర రక్షక దళం వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. నౌకలో ఉన్న మొత్తం 24 మంది సిబ్బందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటన వల్ల తలెత్తే పర్యావరణ సమస్యలను ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని సంబంధిత అధికారులు తెలిపారు. సముద్ర కాలుష్యాన్ని వీలైనంతగా నివారించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# "ఉగ్రవాద నాయకుడు" యూనస్.. బంగ్లాదేశ్‌ని అమెరికాకు అమ్మేస్తున్నాడు..

మొదటి పేజి తరువాయి

సెయింట్ మార్టిన్స్ ద్వీపాన్ని అమెరికాకు ఇవ్వడానికి నిరాకరించినందుకు ఆయన హత్యకు గురయ్యారని చెప్పారు. "అమెరికా సెయింట్ మార్టిన్స్ ద్వీపాన్ని కోరుకున్నప్పుడు, నా తండ్రి అంగీకరించలేదు. ఆయన తన ప్రాణాలను అర్పించాల్సి వచ్చింది. నాకు అలాంటి విధి వచ్చింది. ఎందుకంటే అధికారంలో ఉండటానికి దేశాన్ని అమ్మేయాలనే ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు" అని ఆమె ఫేస్‌బుక్ పోస్టులో చెప్పింది. "ఈ దేశ ప్రజలు జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ పిలుపునకు స్పందించి, ఆయుధాలు చేపట్టి పోరాడి, మూడు మిలియన్ల మందిని విడిపించడానికి తమ ప్రాణాలను అర్పించిన దేశం ఇది. ఆ దేశ నేలలో ఒక్క అంగుళం కూడా ఎవరికీ వదులుకోవాలనే ఉద్దేశ్యం ఎవరికీ ఉండదు. కానీ ఈ రోజు ఎంత దురదృష్టం. అలాంటి వ్యక్తి(యూనస్) అధికారంలోకి వచ్చాడు, మొత్తం దేశ ప్రజలచే పూర్తిగా ప్రేమించబడే వ్యక్తి, ప్రపంచం ప్రేమించబడే వ్యక్తి అయిన ముజిబుర్ రెహమాన్‌కి యూనస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం జరిగింది.?" అని ఆమె ప్రశ్నించారు. తీవ్రవాద గ్రూపుల సహాయంతో యూనస్ ప్రభుత్వ నియంత్రణ చేజిక్కించుకున్నారని హసీనా ఆరోపించారు. "యూనస్ ఉగ్రవాదుల సాయంతో, అంతర్జాతీయ నిషేధించిన వారితో కలిసి అధికారాన్ని చేజిక్కించు కున్నారని ఆమె దుయ్యబట్టారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ ఉగ్రవాద రాజ్యాంగా ఉందని అన్నారు. ఈ తీవ్ర వాద నాయకుడికి గొప్ప బెంగాలీ దేశం యొక్క రాజ్యాంగాన్ని తాకే హక్కు లేదని, అతడిని ప్రజలు ఎన్ను కోలేదు, కాబట్టి అతను చట్టాలను ఎలా మార్చగలడు..? అవామీ లీగ్‌ని ఎలా నిషేధించగలడు అని హసీనా ప్రశ్నించారు.

# మన్‌కీ బాత్ ద్వారా ప్రధాని మోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారు

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీ ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని చెప్పారు. ప్రతినెలా చివరి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. మన్‌కీ బాత్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సనత్‌నగర్‌లోని లింగయ్య నగర్‌లో స్థానికులతో కలసి కిషన్‌రెడ్డి ఈ కార్యక్రమం వీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించడంపై మహిళలకు శిక్షణ ఇచ్చామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. వారు వ్యవసాయానికి సంబంధించిన వివిధ పనుల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గాంలో పాకిస్థాన్ ఉగ్ర వాదులు జరిపిన ఘటనలో 26మంది అమాయకులైన మన పర్యాటకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సైనికులు పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపి నాశనం చేశారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో దేశవ్యాప్తంగా తీరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉగ్ర దాడులను సమర్థంగా ఎదుర్కో వడంలో మన సైనికులు ముందున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.మరోవైపు ప్రధాని మోదీ (ఆదివారం) జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణలోని డ్రోన్‌దీదీలను ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లాలో మహిళలు డ్రోన్లతో వ్యవసాయం చేస్తున్నారని వివరించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ తీసుకున్నారని చెప్పారు. పండ్ల తోటలపై పురుగు మందులు వాడటానికి డ్రోన్లను వినియోగించారని తెలిపారు. ఈ క్రమంలో డ్రోన్ దీదీలను స్కైవారియర్స్‌గా ప్రధాని మోదీ అభివర్ణించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్.. జూన్ 2న కీలక ప్రకటనలు!

హైదరాబాద్ : తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఓ శుభవార్త అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులకు మేలు చేకూర్చే కొన్ని కీలక ప్రకటనలు చేయవచ్చని సమాచారం. ఈ ప్రకటనల్లో భాగంగా ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ కరువు భత్యం (డీఏ)లలో ఒకదానిని విడుదల చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అంతేకాకుండా, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఇతర బకాయిలు, పదవీ విరమణ చేసిన వారికి అందాల్సిన ప్రయోజనాలను కూడా ప్రభుత్వం అదే రోజు చెల్లించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు, ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకంగా ఒక నూతన ఆరోగ్య పథకాన్ని కూడా ఆవిర్భావ దినోత్సవం నాడు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ముగ్గురు ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ కమిటీ పలుమార్లు ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమై వారి నుంచి వినతులు స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించింది. ఉద్యోగులు ప్రస్తావించిన కొన్ని ప్రధాన డిమాండ్లకు కమిటీ సానుకూలంగా స్పందించి, వాటిని ఆమోదించినట్లు ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఈ కమిటీ ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై, తమ సిఫార్సులతో కూడిన నివేదికను అందజేయనున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఈ నివేదికను ఆమోదించిన అనంతరం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఈ అంశాలపై అధికారికంగా ప్రకటన విడుదల చేస్తారని ఉద్యోగ సంఘాల వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న వెలువడనున్న ఈ ప్రకటనల కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పాకిస్థాన్ ఒక విఫల రాజ్యం.. అది ఉగ్రవాదానికి అడ్డా..

హైదరాబాద్ : ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌ను ఒక 'విఫల రాజ్యం'గా అభివర్ణిస్తూ, ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని భారత అఖిలపక్ష బృందం నిన్న బహ్రెయిన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రముఖులతో జరిగిన సమావేశంలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు. "గత కొన్నేళ్లుగా భారత్ ఎదుర్కొంటున్న ఉగ్రవాద ముప్పు గురించి ప్రపంచానికి తెలియజేయడానికే మా ప్రభుత్వం మమ్మల్ని ఇక్కడికి పంపింది. దురదృష్టవశాత్తు ఈ ఉగ్రవాదం వల్ల మేం ఎంతోమంది అమాయకుల ప్రాణాలను కోల్పోయాం. ఈ సమస్యకు పాకిస్థాన్ మూల కారణం. ఆ దేశం ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడం ఆపేంత వరకు ఈ సమస్య పరిష్కారం కాదు" అని ఒవైసీ స్పష్టం చేశారు. ప్రతి భారతీయుడి ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని ఒవైసీ తెలిపారు.

"పాకిస్థాన్ మరోసారి ఇలాంటి దుస్సాహసానికి పాల్పడితే వారు ఊహించని దానికంటే తీవ్రమైన ప్రతిస్పందన ఉంటుంది" అని హెచ్చరించారు. తీవ్రమైన కవ్వింపు చర్యలు ఎదురైనా భారత్ ఎప్పుడూ సంయమనం పాటిస్తూ వస్తోందని గుర్తుచేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ ఉగ్రవాదం సృష్టిస్తున్న మానవ విషాదాన్ని ఆయన వివరించారు. "ఆరు రోజుల క్రితం పెళ్లయిన మహిళ ఏడో రోజే వితంతువుగా మారింది. రెండు నెలల క్రితం వివాహమైన మరో మహిళ కూడా ఈ దాడిలో తన భర్తను కోల్పోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. "మా రాజకీయ అభిప్రాయాలు వేరైనా, దేశ సమగ్రత విషయంలో మేమంతా ఒక్కటే. ఈ విషయాన్ని మా పొరుగు దేశం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి" అని ఒవైసీ అన్నారు. భారతదేశానికి తన పౌరులనే కాకుండా, దేశంలో నివసించే ప్రతి ఒక్కరి భద్రతను కాపాడటానికి కావలసిన శక్తిసామర్థ్యాలున్నాయని ఒవైసీ నొక్కిచెప్పారు.

"పాకిస్థాన్ లాంటి విఫల రాజ్యం నుంచి వస్తున్న అన్ని రకాల ముప్పులను మన వాయు రక్షణ వ్యవస్థలు, సాంకేతిక పరిజ్ఞానం సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి" అని ఆయన తెలిపారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులను అరికట్టేందుకు అంతర్జాతీయ సహకారం చాలా అవసరమని ఒవైసీ పేర్కొన్నారు. బైజయంత్ పాండా నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందంలో ఒవైసీతో పాటు గులాం నబీ ఆజాద్, బీజేపీ ఎంపీలు నిషికాంత్ దూబే, ఫాంగ్నాన్ కొన్యాక్, ఎన్‌జేపీ ఎంపీ రేఖా శర్మ, ఎంపీ సత్నామ్ సింగ్ సంధు, రాయబారి హర్ష్ ష్రింగ్లా తదితరులు ఉన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్పందన, సీమాంతర ఉగ్రవాదంపై దేశం సాగిస్తున్న పోరాటం గురించి అంతర్జాతీయ భాగస్వాములకు వివరించడమే ఈ బృందం పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ బృందం సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా దేశాల్లో పర్యటించనుంది. ఉగ్రవాదంపై భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని స్పష్టం చేయడం, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడం ఈ పర్యటన లక్ష్యాల్లో భాగం.

# ఆపరేషన్ సిందూర్ విజయం ప్రజలను ఎంతో ప్రభావితం చేసింది

మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి మోదీ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వసం చేయడలో అద్భుతమైన పరాక్రమం ప్రదర్శించి దేశాన్ని ఉన్నతంగా నిలిపిందన్నారు.

ఆపరేషన్ సిందూర్ సైనిక మిషన్ కాదు: పీఎం మోదీ

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంగా మనం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త నమ్మకాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ అంటే కేవలం ఒక సైనిక మిషన్ కాదని, అది మన సంకల్పం, ధైర్యానికి ప్రతీక అని, మారుతున్న భారత దేశ ముఖచిత్రమని ప్రధాన మంత్రి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశమంతటా భక్తిభావం నింపిందని, జాతీయజెండాలతో సైన్యానికి అభినందనలు తెలియచేయడానికి పల్లెల నుంచి మహానగరాల వరకు కదలి వచ్చాయని చెప్పారు.

ఆపరేషన్ సిందూర్ తో యువతలో దేశభక్తి

ఆపరేషన్ సిందూర్ విజయం ప్రజలను ఎంతో ప్రభావితం చేసిందని, సైన్యంలో వాలంటీర్లుగా చేరేందుకు ఎందరో యువకులు ముందుకు వచ్చారని అన్నారు. ఇక మావోయిస్టులపై ప్రభుత్వం చేస్తున్న యుద్ధం గురించి మాట్లాడిన ప్రధాని మోదీ మావోయిస్టుల ప్రభావంతో చాలా గ్రామాలు బస్సు సదుపాయానికి దూరంగా ఉండేవని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని ప్రధాన మంత్రి చెప్పారు.

మావోయిస్ట్ ప్రభావిత గ్రామానికి తొలిసారిగా బస్సు

మావోయిజానికి వ్యతిరేక సామూహిక పోరాటంతో అలాంటి ప్రాంతాలకు కూడ ప్రాథమిక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయంటూ, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కాటేఝరి గ్రామాన్ని



ఉదహరించారు. అ ఊరికి మొదటిసారిగా చేరుకున్న బస్సుకు స్థానికులు డప్పులతో స్వాగతం పలికారని చెప్పారు. బస్సు రాకతో తమ జీవితం సుఖవంతంగా సాగుతుందని గ్రామస్తులు చెబుతున్నారని అన్నారు.

డ్రోన్ దీదీలు స్కై వారియర్స్

ఇక ప్రధాని మోదీ గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా మారి వ్యవసాయంలో నూతన విప్లవాన్ని తీసుకువస్తున్నారని, తెలంగాణాలోని సంగారెడ్డి మహిళలు అందుకు నిదర్శనమని అన్నారు. సంకల్పానికి సాంకేతిక పరిజ్ఞానం తోడైతే ఏదైనా సాధించవచ్చని నిరూపించారని అన్నారు. ఆ మహిళలు డ్రోన్ ల సహాయంతో 50 ఎకరాల విస్తీర్ణంలో మందుల పిచికారీ పనిని నిర్వహించారు. వారు డ్రోన్ ఆపరేటర్లుగానే కాక స్కై వారియర్స్ గా గుర్తింపు పొందారని అభినందించారు.

యోగా దినోత్సవంపై ప్రధాని మోదీ

వచ్చే నెల 21న జరిగే యోగా దినోత్సవాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని యోగా జీవన విధానాన్ని మారుస్తుందని, ఇప్పటిదాకా యోగాకు దూరంగా ఉన్నవారు దానికి అనుసంధానం కావాలని పిలుపునిచ్చారు. పదేళ్ల క్రితం 2015 జూన్ 21న ప్రారంభమైన యోగా దినోత్సవం ఎంతో ఆదరణ పొందుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర అనే కార్యక్రమం ప్రారంభించిందని, విశాఖపట్నంలో జరిగే 'యోగదినోత్సవం'లో పాల్గొనే అవకాశం తమకు లభిస్తోందని ప్రధాన మంత్రి వెల్లడించారు.

ఆయుర్వేదంపై ప్రధాని మోదీ చెప్పిందిదే

యోగాతో పాటు ఆయుర్వేదాన్ని మరింత అభివృద్ధి చేయవలసి ఉందని ప్రధాని మంత్రి అన్నారు. ఈ నెల 24 న దీనిపై ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ తులసీభాయ్ సమక్షంలో అవగాహన పత్రాలపై సంతకాలు జిరిగాయని గుర్తు చేశారు. దీంతో ఆయుష్ ప్రపంచ వ్యాప్తంగా మరింత మందికి చేరేందుకు వీలువుతుందని అన్నారు. ఇంకా ఎన్నో ఆసక్తికర అంశాలను ప్రధాని మోదీ తన మన్ కీ బాత్ ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఏపీలో జగన్, షర్మిల.. తెలంగాణలో కేటీఆర్, కవిత సీన్లు ఒక్కటే..!

మొదటి పేజి తరువాయి

మొన్న వైఎ స్సార్ కుటుంబం.. ఇపుడు కేసీఆర్ కుటుంబం.. అన్నల పైకి చెల్లెలను ఉసి గోల్పడంలో కాంగ్రెస్ కీల కంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ కు వ్యతిరేకత మొదలైందని.. రేవంత్ బీద అరుపులు అరుస్తున్నారని విమర్శించారు. ప్రజలలో ఉన్న వ్యతిరేకతను.. మళ్లించేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. టీఆర్ఎస్ పుట్టి మునిగిపోయిందని.. దేశంలో బీజేపీ వెలిగిపోతోందని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. "తెలంగాణలో బీజేపీ బలపడింది.. భవిష్యత్ లో అధికారంలోకి కూడా రానుంది. కవిత లేఖ రాసింది వాస్తవమే.. కవిత కేసీఆర్ ను కలిసే పరిస్థితి లేదా? కేసీఆర్ ప్రతిపాదిస్తున్న కేటీఆర్ ను సవాలు చేస్తున్నట్టుగానే కవిత సవాలు అర్థం అవుతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని అంగీకరించను అని చెప్ప కనే చెపుతోంది. అన్న ఆధిపత్యాన్ని సవాలు చేయడమే లేఖాస్త్రం. కవిత సామాజిక తెలంగాణ గురించి మా ట్లా డటం.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగానే ఉంది. భారత దేశం ఆర్థికంగా అత్యంత బలోపేతంగా నిలు స్తోంది. భారత దేశం 4 వ ఆర్థిక అతిపెద్ద దేశంగా గుర్తింపు పొందింది. భారత్ జపాన్‌ను అధిగమి ంచింది. మోదీ నాయకత్వానికి తార్కాణం. వికసిత భారత్ కూడా కచ్చితంగా సిద్ధిస్తుంది." అని వ్యాఖ్యానించారు.

# ఎన్టీఆర్ నుండి చంద్రబాబు వరకు.. రాయలసీమకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు!

మొదటి పేజి తరువాయి

రాయలసీమ ప్రజల నుండి ఎటువంటి స్పందన వచ్చిందో, మరల ఇప్పుడు 2024 ఎన్నికల్లో అదే స్థాయిలో ఆదరణ వచ్చిందన్నారు. ఇరిగేషన్ రంగంలో తెలుగు గంగ, జిఎన్ఎస్ఎస్, హంద్రీనీవా, హెచ్ఎల్ సి ఇలా ఎన్నో ప్రాజెక్టులు టీడీపీ హయాంలోనే నిర్మించామన్నారు. రాష్ట్రంలో మిగతా ప్రాంతాల కంటే రాయలసీమలోని హంద్రీనీవా ప్రాజెక్టుకే అత్యధికంగా బడ్జెట్లో రూ.3240 కోట్లు సీఎం కేటాయించారని మంత్రి నిమ్మల చెప్పుకోచ్చాడు. రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ%ెూ% 'అన్నమయ్య ప్రాజెక్టు తక్కువ నిర్మాణంతో రూపొందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఈలోపు వాస్తవ పరిస్థితిని అధికారులతో చర్చిస్తున్నాం. డ్యామ్ నిర్మాణం పూర్తి అయ్యేలోపు రైతుల సూచనల మేరకు లిఫ్ట్ ద్వారా కెనాల్స్ ద్వారా మీరు సరఫరా చేసేందుకు ప్రయత్నం చేస్తాం. గత పాలకుల ఇసుక దోపిడీ, లూటీ వల్లే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. 41 మంది చనిపోతే నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కనీసం పరామర్శించలేదు. అన్నమయ్య డ్యామ్ నిర్మాణానికి అంచనాలు రూపొందిస్తున్నాం' అని అన్నారు. 'నాడు ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తరువాత రాయలసీమ ప్రజల నుండి ఎటువంటి స్పందన వచ్చిందో, మరల ఇప్పుడు 2024 ఎన్నికల్లో అదే స్థాయిలో ఆదరణ వచ్చింది. ఎన్టీఆర్ నుండి చంద్రబాబు నాయుడు వరకు రాయలసీమకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇరిగేషన్ రంగంలో తెలుగు గంగ, జిఎన్ఎస్ఎస్, హంద్రీనీవా, హెచ్ఎల్సి ఇలా ఎన్నో ప్రాజెక్టులు టీడీపీ హయాంలోనే నిర్మించాం. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా హంద్రీనీవా మొదటి దశ పనులు పూర్తి చేస్తాం. రాష్ట్రంలో మిగతా ప్రాంతాలకంటే రాయలసీమలోని హంద్రీనీవా ప్రాజెక్టుకే అత్యధికంగా బడ్జెట్లో రూ.3240 కోట్లు కేటాయించారు చంద్రబాబు. ఒంటిమిట్ట భూ కబ్జాదారులను కఠినంగా శిక్షిస్తాం' అని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పుకొచ్చారు.

# భారత్‌లో మళ్లీ కరోనా కేసులు.. అత్యధికంగా ఈ రాష్ట్రంలోనే నమోదు!



న్యూఢిల్లీ : భారత్‌లో మళ్లీ కరోనా కేసులు కలకలం రేపుతున్నాయి. దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. కరోనాతో మహారాష్ట్రలోని థానేలో 21 ఏళ్ల యువకుడు మృతి చెందారు. ఇక, బెంగళూరులో 84 ఏళ్ల వృద్ధుడు మరణించాడు. అయితే.. మృతి చెందిన ఇద్దరికీ ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు. కరోనా సోకిన వారిలో ప్రధానంగా జ్వరం, ముక్కు నుంచి నీరు కారడం, గొంతు నొప్పి, తల నొప్పి, అలసట, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు ఉన్న వాళ్లు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళలో అత్యధిక కరోనా కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లోనూ కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని థానేలో కొత్తగా 8 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం మహారాష్ట్రలో 18 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయని అధికారులు చెప్పారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేరళలో 273 కరోనా యాక్టివ్ కేసులు, తమిళనాడులో 66, మహారాష్ట్రలో 56, ఢిల్లీలో 23, కర్ణాటకలో 36 యాక్టివ్ కేసులు నమోదు అయ్యాయని అధికారులు తెలిపారు.

# జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!

మొదటి పేజి తరువాయి

ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ ఫీలవుతున్నారు. భారతదేశం ప్రపంచ నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని నీతి అయోగ్ ప్రకటించింది. నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ : నీతి అయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యమ్ ఈ మేరకు తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం మనకంటే అమెరికా, చైనా, జర్మనీలు మాత్రమే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్నాయని ఇప్పుడు మనం నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అనుసరిస్తున్న ప్రణాళికను కొనసాగిస్తూ ఇదే విధంగా రెండున్నర, మూడు ఏళ్లలోపు ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సత్తా చాటుతున్న భారత్ : 2010 సంవత్సరంలో భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో పదవ స్థానంలో ఉందని, 2019 నాటికి బ్రిటన్ వెనక్కి నెట్టి ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఆయన వెల్లడించారు. ఆరు సంవత్సరాల కాలంలో నాలుగు స్థానాలు పైకి ఎగబాకి భారత్ తన సత్తా చాటింది అని పేర్కొన్నారు. శరవేగంగా భారత్ ఆర్థిక అభివృద్ధి : 2026 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ అంచనాలు దాదాపు 4187.017 డాలర్లకు చేరుకుంటుందని ఇప్పటికే %ఐఎంఎట% వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ ఏప్రిల్ ఎడిషన్ నివేదిక ఒక అంచనా వేసింది. ఇక వచ్చే రెండేళ్లలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆ నివేదికలో పేర్కొంది. 2025 సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం 2026లో 6.3 శాతం వృద్ధి నమోదు చేస్తాయని అంచనా ఉంది. జపాన్ ను ఓవర్ టేక్ చేసిన భారత్ : భారత ఆర్థిక అభివృద్ధికి భారతదేశ జనాభా ఎంతగానో దోహదపడుతున్నట్టు నీతి అయోగ్ సీఈఓ వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందే దేశంగా భారతదేశం మారిందని, 30 సంవత్సరాల కాలంలో భారత్ ఆర్థికంగా ప్రగతి సాధించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి జపాన్ దేశాన్ని ఓవర్ టేక్ చేసి భారత్ శరవేగంగా దూసుకుపోవడం ఇప్పుడు ప్రతి ఒక్కరికి సంతోషం కలిగిస్తుంది.

# ఏపీ రాజకీయాల్లో మరో సంచలనం.. విజయసాయి రెడ్డి టీడీపీ కీలక నేతతో నిజంగానే భేటీ అయ్యారా?

మొదటి పేజి తరువాయి

దర్యాప్తు బృందం దూకుడుగా వెళ్తోంది. ఇప్పటికే గత ప్రభుత్వంలో కీలక వ్యవహరించిన నాయకులు, అధికారులను ప్రశ్నించింది. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సహా మరికొందరిని అరెస్టు చేసింది. అంతకుముందు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. తాజాగా విజయసాయికి సంబంధించి సంచలన విషయం టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది. టీడీ జనార్ధన్‌తో భేటీ.. లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు హాజరు కాబోయే ముందు రోజు సాయంత్రం.. విజయసాయి రెడ్డి తెలుగుదేశం పార్టీ కీలక నేత టీడీ జనార్ధన్‌ను కలిసినట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. టీడీ జనార్ధన్, విజయసాయి రెడ్డి ఒకరి వెంట ఒకరు.. ఒక ఇంట్లోకి వెళ్లడం, ఆ తర్వాత ఎవరికి వారుగా బయటకు వచ్చి వేర్వేరు కార్లలో వెళ్లడానికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 45 నిమిషాల పాటు సమావేశం.. మార్చి 11 సాయంత్రం 5:49 గంటలకు విజయసాయి రెడ్డి.. తాడేపల్లిలోని పార్క్ విల్లేలో.. విల్లా నెం. 27లోకి వెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ విల్లా ప్రముఖ నిర్మాత ఆది శేషగిరిరావుదని సమాచారం. విజయసాయి రెడ్డి లోపలికి వెళ్లిన కొద్ది సేపటికి.. టీడీ జనార్ధన్ అదే విల్లాలోకి వెళ్లారు. సుమారు 45 నిమిషాల పాటు వారిద్దరూ ఆ ఇంట్లోనే భేటీ అయినట్టు ప్రచారం జరుగుతోంది. సాయంత్రం 6:50 గంటలకు విజయసాయి రెడ్డి బయ టకు రాగా.. ఆ వెంటనే జనార్ధన్ కూడా విల్లా నుంచి వెళ్లిపోయారు. దీనికి సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ అంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి. భేటీపై అనుమానాలు.. లిక్కర్ స్కామ్ కేసు విచారణకు హారజరు కావడానికి కొన్ని గంటలు ముందు ఈ భేటీ జరగడం పలు అనుమానాలకు దారితీస్తోందని.. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలు తరువాత.. విజయసాయి రెడ్డి సీఐడీ విచా రణకు హాజరైనట్టు తెలుస్తోంది. విచారణ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.

# నేను ప్రభుత్వానికి అనుకూలంగా కాదు.. ప్రతిపక్షానికి పనిచేస్తున్నాను.. శశిథరూర్ స్పష్టీకరణ

మొదటి పేజి తరువాయి

పాక్ ఉగ్రకుట్రలను ప్రపంచదేశాలకు తెలిపేందుకు భారత దౌత్య బృందం విదేశాల్లో పర్యటిస్తుంది. కాగా.. శశిథరూర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం అమెరికాకు వెళ్లింది. ఈక్రమంలోనే న్యూయార్క్‌లోని 9/11 మెమోరియల్‌ను బృందం సందర్శించింది. ఈ సందర్భంగా శశిథరూర్ మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకొన్న చర్యలను ఆయన తెలిపారు. శశిథరూర్ మాట్లాడుతూ.. "పహెల్గాంలో మతం ఆధారంగా పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడితో భారత్‌లో మతపరమైన అల్లర్లు సృష్టించాలనేది వారి ప్రయత్నంగా తెలుస్తోంది. ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థ ఈ దారుణానికి పాల్పడింది. అది లష్కరే తోయిబా అనుబంధ సంస్థ. దీన్ని ఉగ్రసంస్థగా ప్రకటించాలని ఐక్యరాజ్యసమితి భారత్ ఇప్పటికే కోరింది." అని అన్నారు.ప్రభుత్వం కోసం పనిచేయట్లేదు.. తాను ప్రభుత్వం కోసం పనిచేయట్లేదని శశిథరూర్ చెప్పుకొచ్చారు. "నేను ప్రభుత్వం కోసం పనిచేయట్లేదు. ప్రభుత్వంలో కాకుండా.. ప్రతిపక్ష పార్టీలో ఉన్నాను. ఈ దాడి తర్వాత పాక్‌పై తీసుకోవాల్సిన అంశాలను ఉద్దేశిస్తూ నేను ఒక వ్యాసం రాశాను. సరిగ్గ రెండ్రోజుల తర్వాత భారత బలగాలు పాక్‌ను బలంగా, తెలివితో దెబ్బతీశాయి. పాక్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలపై భారత బలగాలు కచ్చితమైన దాడులు చేసి.. వాటిని ధ్వంసం చేశాయి. మేం ఉగ్రస్థావరాలపై దాడి చేస్తే.. పాక్ సైన్యం స్పందించింది. మాపై ప్రతిదాడులకు దిగింది. వాటిని సమర్థమంతంగా తిప్పికొట్టాం. ఈ ఆపరేషన్‌తో ఉగ్రచర్యలను భారత్ సహించదనే గట్టి సందేశం ఇచ్చింది. ఇది పహెల్గాం దాడికి ప్రతిస్పందన మాత్రమే తప్ప.. పాక్‌తో యుద్ధం చేయాలనేది మా ఉద్దేశం కాదు. దాన్ని మేము కోరుకోవడం లేదు. దేశ ప్రజల రక్షణే మాకు ముఖ్యం" అని శశిథరూర్ పేర్కొన్నారు.

# మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ ఆరోపణలపై విచారణ చేపట్టాలి

మొదటి పేజి తరువాయి

జరిగిన అవమానం తనను తీవ్రంగా బాధించిందని బీఆర్ఎస్ నేత ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇలాంటి వేదికలపై ఎదుర్కొన్న అనుభవాలను చెప్పేందుకు ఎంతో ధైర్యం కావాలన్నారు. మిల్లా ఆరోపణలపై విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సుదీర్ఘ పోస్టు పెట్టారు. "మిస్ వరల్డ్ వంటి అంతర్జాతీయ వేదికలపై స్త్రీ ద్వేషపూరిత మనస్తత్వాన్ని గట్టిగా ఎదుర్కోవడానికి చాలా ధైర్యం అవసరం. మిల్లా మ్యాగీ చాలా బలమైన మహిళ. తెలంగాణలో మీరు ఇలాంటి అవమానపూరిత పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చినందుకు నేను నిజంగా చింతిస్తున్నాను. తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉంది. మేము వారిని గౌరవిస్తాము, వృద్ధికి సమాన అవకాశాలను అందిస్తాము. మా భూమి నుంచి వచ్చిన గొప్ప నాయకులలో రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి కొందరు మహిళలు ఉన్నారు. ఒక ఆడపిల్ల తండ్రిగా, ఏ స్త్రీ లేదా అమ్మాయి ఇలాంటి భయంకరమైన అనుభవాలను ఎదుర్కోకూడదని నేను కోరుకుంటున్నాను. మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తునకు డిమాండ్ చేస్తున్నాను" అని కేటీఆర్ తన పోస్టులో రాసుకొచ్చారు. కాగా, మిల్లా మాగీ వ్యక్తిగత మరియు నైతిక కారణాలను చూపుతూ పోటీల నుండి వైదొలగి, స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆమె బ్రిటిష్ టాబ్లాయిడ్ 'ది సన్'తో మాట్లాడుతూ,




పోటీల వాతావరణం "ఒక లక్ష్యంతో కూడిన అందం" అనే తన అంచనాలకు అనుగుణంగా లేదని పేర్కొన్నారు. రోజంతా, అల్పాహారం సమయంలో కూడా మేకప్‌తో, బాల్ గౌన్‌లలోనే ఉండాలని పోటీదారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. "పోటీలకు ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతగా మధ్యవయస్కులైన పురుషులతో సోషల్ కలవాలని కోరినప్పుడు అసలు సమస్య మొదలైంది" అని 'ది సన్' పత్రికకు మిల్లా మాగీ వివరించినట్లు సమాచారం. అయితే, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ మరియు సీఈఓ జూలియా మోర్లీ ఈ ఆరోపణలను ఖండించారు. మిల్లా మాగీ తల్లి అనారోగ్యం కారణంగా కుటుంబ అత్యవసర పరిస్థితి ఏర్పడిందని, అందుకే పోటీ నుండి వైదొలగాలని అభ్యర్థించారని తెలిపారు. "మిల్లా పరిస్థితికి మేము సానుభూతితో స్పందించి, పోటీదారురాలి శ్రేయస్సు మరియు ఆమె కుటుంబానికి ప్రాధాన్యతనిస్తూ వెంటనే ఆమెను ఇంగ్లాండ్‌కు తిరిగి పంపడానికి ఏర్పాట్లు చేశాం. దురదృష్టవశాత్తు, కొన్ని యూకే మీడియా సంస్థలు మిల్లా మాగీ భారతదేశంలో తన అనుభవం గురించి చేసినట్లుగా తప్పుడు మరియు పరువు నష్టం కలిగించే ప్రకటనలను ప్రచురించినట్లు మా దృష్టికి వచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి మరియు మాతో ఆమె గడిపిన వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయి" అని జూలియా మోర్లీ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన భీమ్ భరత్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: శంకరపల్లి ( జనం రిపోర్టర్ ) : చేవల్ల నియోజకవర్గం లోని శంకర్ పల్లీ మండలం మహారాజపేట్, ఇరుకుంట తండా, అంతప్ప గూడెం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్



పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు దశల వారీగా ఈ సాయాన్ని విడుదల చేస్తాం వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. కాగా మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు ...మరియు ఎస్టీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హమీల్లోనూ ఈ వాగ్ధానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్టీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు ..ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి గారు ,,చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ మరియు ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు....

## జూదమాడుతూ పట్టుబడ్డ 14 మందిపై కేసు నమోదు.
## 1.95 లక్షల నగదు స్వాధీనం,
## 19 ద్విచక్ర వాహనాలు సీజ్. డిఎస్పీ జి సాయి ప్రశాంత్



రాజవొమ్మంగి, మే 25 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలో కిమ్మలగెడ్డ అటవీ ప్రాంతంలో శనివారం జూదమాడుతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు ఇద్దరు సిఐలు,నలుగురు ఎస్ఐలు మరియు సిబ్బందితో పోలీసు రైడింగ్ నిర్వహించారు ఈ రైడింగ్ లో జూదమాడుతూ 14 మంది పట్టుబడ్డారని వీరిపై కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ జి సాయి ప్రశాంత్ శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు వీరి వద్ద నుంచి 19 ద్విచక్ర వాహనాలు,ఒక లక్షా తొంబై అయిదు వేలు (1.95 రూ.)నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు, మరికొందరు పరారయ్యారని వారి వివరాలు సేకరించి వారిపై కూడా కేసు నమోదు చేస్తామని తెలిపారు జూదం ఆడటం వల్ల గిరిజన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు జూదక్రీడలకు ఫైనాన్స్ సపోర్ట్ చేస్తున్న వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు ఇటువంటి చట్టవ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ రైడింగ్ లో రాజవొమ్మంగి,అడ్డతీగల సిఐలు ఎన్ సన్యాసినాయుడు,నరసింహ మూర్తి, నలుగురు ఎస్ఐలు చినబాబు,వినోద్,వెంకటేష్,నరసింహ మూర్తి లతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గత 27 రోజులుగా కమ్యూనిటీ
## హెల్త్ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారం ,సమ్మె విరమణ



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : కొరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె విషయంలో, గౌరవ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యుల హామీ మేరకు, నాయకులు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నాడు గౌరవ



మంత్రి ని కలిసి సమయాల మీద చర్చించడం జరిగింది, ఈ క్రమంలో మంత్రివర్యులు కూడా సానుకూలంగా స్పందించి, సమ్మె విరమించి విధులకు హాజరు అవ్వాలని, రాబోయే కాలంలో సమస్యల మీద పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, గౌరవ మంత్రివర్యుల హామీ మేరకు రాష్ట్ర నాయకులు నిరంజన్, సందీప్, వినోద్ సమ్మెను,జిల్లా అధ్యక్షురాలు టీ, ప్రవళిక విరమిస్తున్నట్లు ప్రకటించారు...అలాగే ఈ సమ్మె కాలంలో మాకు ఎంతగానో సహకరించిన రాష్ట్ర లోని ప్రతి ఒక్క కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కి,పర్మిషన్స్ ఇచిన కలెక్టర్ కి, వైద్య ఆరోగ్య శాఖ అధికారికి, పోలీస్ అధికారులకు, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బందికి, మెడికల్ ఆఫీసర్లకు ధన్యవాదాలు మాకు అన్ని విధాలుగా సపోర్ట్ గా ఉన్న ఉద్యోగులకు, కు, కార్యకర్తలకు ఉపాధ్యక్షురాలు జి వనజ ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారుఅలాగే ఈ సమ్మె లో మేము ఎలా ముందుకు వెళ్ళాలి అని ప్రతి అడుగులో మాకు తోడుగా ఉన్నటువంటి సంఘ నాయకులకు, ఏపీ హంస నాయకులకు, నాయకులకు, నాయకులకు, నాయకులు, ఏఐటీయూసీ, సీఐటీయూ. నాయకులకు, నర్సింగ్ సంఘాలు, స్టూడెంట్ ఫెడరేషన్ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులకు, మరి ముఖ్యంగా మా సమస్యలు ప్రభుత్వానికి తెలిసేలా ఎప్పటికప్పుడు మా సమస్యలను వార్తాపత్రిక లో కథనాలు వేస్తూ మాకు తోడ్పాటు అందించిన మీడియా మిత్రులకు జిల్లాజనరల్ సెక్రటరీ పల్లపాటి లింగరాజు మరియు జిల్లా నాయకురాలు జ్యోష్న, ప్రవంతి, ట్రెసర్ కె. సంధ్య, చీఫ్ అడ్వైసర్ కొడాలి సృజన,కో ఆర్డినేటర్ దీక్షత గుంటూరు జిల్లా నుంచి ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు.

# వందల సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు భూమి పట్టాలు ఇవ్వాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నాయకత్వంలో సిపిఎం జిల్లా బృందం కిల్ల గణపురం మండలం షాపూర్ శివారు, మామిడిమడ శివారు భూముల్లో సాగు చేసుకుంటున్నా గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని భూ పోరాట సాధన కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో న నాలుగు నెలలుగా ఆందోళన నిర్వహిస్తున్న పాదయాత్రలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైనది కాదని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ గారు పర్యటించడం జరిగింది. భూ పోరాట కేంద్రాలైన వినికితాండ, కర్నే తండాల్లో సభలు జరిపి దాదాపు రెండు వందల యాభై సంవత్సరాలుగా సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని సీలింగ్ చట్టం ప్రకారం రాజ బహుదూర్ కు ఉన్న పట్టాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.దున్నేవారికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దున్నేవాడికి భూములు దక్కాలనిరాజా బహదూర్ బినామీలను తరిమికొట్టాలిఒక వ్యక్తి పేరా 480 ఎకరాలు ఉండడం సీలింగ్ యాక్ట్ కు విరుద్ధంలి.భూ అక్రమాల వెనక పెద్దల హస్తం ఉన్నది జిల్లా కలెక్టర్ గారికి, ఆర్డిఓ, సీసీఎల్ఏ గారికి ఫిర్యాదు చేసిన స్పందించడం లేదు. భూ అక్రమదారులకు అండగా ఉన్నారాలి? సీలింగ్ చట్టాన్ని అమలు జరిపి గిరిజనులకు భూములు ఇస్తారా తేల్చాలిలి ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్ గారు, సిసిఎల్ఏ గారు, ఆర్డీవో గారు, వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి గారు స్పందించి గత 250 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకులి లిపట్టాలు ఇవ్వాలని లేనిచో దశలవారి ఉద్యమాలు సమశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఉద్యమాల ద్వారానే భూముల హక్కులను సాధించుకోవాలి.జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు.దున్నేవాడికే భూములు దక్కా లని డిమాండ్ చేశారు. కొందరు ఆక్రమణదారులు గిరిజనుల భూములపై కన్నేశారు. ఒక వ్యక్తి పేరు 480 ఎకరాల భూమి ఉండడం సీలింగ్ యాక్ట్ కు విరుద్ధం. ఖిల్లా ఘనపూర్ ప్రాంతంలోని రాజా బహదూర్ బినామీల ను తరిమికొట్టి గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములను సాధించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఖిల్లా ఘనపూర్ మండల పరిధిలోని 8 గిరిజన తండాలకు చెందిన 800 గిరిజన కుటుంబాలవి 480 ఎకరాల భూములను రాజా బహుదూర్ బినామీలు వచ్చి భూములు కబ్జా చేసుకునే ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, భూ పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సిపిఎం సంపూర్ణ మద్దతిస్తుందని తెలిపారులి .



ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గిరిజన కుటుంబాలను కలిసి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాల అడిగి తెలుసుకున్నారు. కుటుంబాలతో ఆయన మాట్లాడుతూ... ఐదు తరాలుగా ఈ ప్రాంతంలోని 800 గిరిజన కుటుంబాలు 480 ఎకరాలను సాగు చేసుకుని జీవిస్తుంటే కొంతమంది భూములను కబ్జా చేసుకోవడానికి గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల పోరాటం తీవ్ర రూపం దాల్చకముందే సాగు చేస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏండ్ల తరబడి గిరిజన కుటుంబాలు కలెక్టర్, ఆర్డిఓ , ఎమ్మార్వోల చుట్టూ పట్టా కోసం తిరిగి డబ్బులు ఖర్చు చేసుకున్నారు. తప్ప భూములు సొంతం కాలేదని ఆయన అన్నారు. కలెక్టర్ గిరిజనుల విన్నపాన్ని సీసీఎల్ ఎ కు పంపినా అక్కడి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడం చూస్తుంటే ఈ పాలకులు ఎవరి పక్షాన ఉంటున్నారో తెలుస్తుందని ఆయన మండిపడ్డారు. గిరిజనులు ఐక్యమత్యంతో ఉండి పట్టాలు సాధించుకునే దాకా సిపిఎం వారికి అండదండలు ఇస్తుందని అన్నారు. సాగు భూములు తప్ప ఇతర ఆస్తులు లేని అమాయక గిరిజనులను చూసి బడా భూస్వాములు ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. కబ్జాదారుల పక్షమే పాలకవర్గాలు ఉండడం విచిత్రమన్నారు. వందల కుటుంబాలు సాగు చేసుకుని జీవిస్తున్న వీరి బతుకులపై భూస్వాములు కుట్రలు పన్నుతున్నారని ఆయన అన్నారు. గుట్టలు లోయలుగా ఉన్న భూములను తమ రక్తం చెమట తీసి చదును చేసి సాగుభూములుగా మార్చుకున్న గిరిజనులకు పట్టాలు అంటే ఏమిటో తెలియక పోవడం వల్లే ఇన్నాళ్లు గుడ్డిగా బతికారని ఆయన అన్నారు. గిరిజనుల కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొంతమంది వీరి భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజావారి పేరా రికార్డు లేనప్పటికీ దొంగ పత్రాలు సృష్టించి భూములపై హక్కులు పొందే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ కాగితాలు సృష్టించక ముందే రైతులు మేలుకొని ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఎండోమెంట్ భూదాన్ ఉద్యమాలనే టార్గెట్ చేస్తూ భూ బకాసురులు భూములను ఆక్రమించుకుంటున్నారని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా సీలింగ్ యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ బడా భూస్వాములయైన రాజా బహదూర్ బినామీలకు ఇంత పెద్ద మొత్తంలో భూములు ఉండడం విచిత్రమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ,వందల సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న గిరిజన తండా వాసులకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దున్నే వాడికి భూమి కావాలనీ తండావాసులంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎరుపులోనే మెరుపు ఉన్న త్యాగాల ఎర్రజెండా తమ భూముల హక్కుల కోసం చేస్తున్న పోరాటాలకు ఎల్లప్పుడు అండదండలు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్, భూ పోరాట సాధన కమిటీ కన్వీనర్ శుక్రు నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర చారి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. లక్ష్మి, జయమ్మ ,కృష్ణ ,భరత్, దాసు, శ్రీను, లక్ష్మనాయక్, రాజి, మన్నే, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన భీమ్ భరత్ గారు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి / శంకర్పల్లి ( జనం రిపోర్టర్ ) : శంకర్ పల్లీ మండలం మహారాజపేట్, ఇరుకుంట తండా, అంతప్ప గూడెం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ గారు ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు దశల వారీగా ఈ సాయాన్ని విడుదల చేస్తాం వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. కాగా మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు ...మరియు ఎస్టీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ



వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హమీల్లోనూ ఈ వాగ్ధానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్టీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు ..ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి గారు ,,చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, %చీూఖ×% మరియు ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు....

## ఓజా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు పంపిణీ.
## జూన్ ఒకటవ తేదీన నూతన కార్యవర్గం ఎన్నిక



( జనం రిపోర్టర్ ) : అవర్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వాల్మీకి నాగరాజు ఉదయం అందచేశారు. ఆదివారం ఉదయం పెందుర్తి ప్రెస్ క్లబ్ లో విశాఖ జిల్లాకు సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని ఓయూ సభ్యత్వాలను స్వీకరించారు ఈ సందర్భంగా అక్కడక్కడ గుర్తింపు కార్డులు తయారుచేసి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు వాల్మీకి నాగరాజు మాట్లాడుతూ వచ్చే నెల ఒకటో తారీఖున ఆదివారం విశాఖ జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక జరుగుతుందని ఈ సమావేశంలో సభ్యులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు జర్నలిస్టు సంక్షేమం కోసం పాటుపడే మంచి నాయకులను ఎన్నుకోవాలని ఓజా సభ్యులకు ఆయన సూచించారు ఓజా రాష్ట్ర జిల్లా స్థాయి కార్యవర్గంలో మహిళ జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తామని వాల్మీకి నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓజా రాష్ట్ర నాయకులు జాన్ వర బాబు, ధమరసింగి కనకరాజు, జిల్లా నాయకులు దూది వెంకట్, నరేంద్ర, జెర్రిపోతుల గోపి, సిద్ధ నాతి గోపి, రాజ్ కమల్, గొర్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మాజీ కార్పొరేటర్ ల సంవత్సరిక
## కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం. ఎస్.రాజ్ ఠాగూర్



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 25. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ దొంతుల లింగం, తాజా మాజీ కార్పొరేటర్ పెద్దల్లి ప్రకాష్ తల్లి స్వర్గస్తులైన సందర్భంగా నిర్వహించిన సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి కుటుంబానికి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం అతి గౌరవంగా, సంతాపభరితంగా కొనసాగింది, మానవ జీవితంలో తల్లిదండ్రుల పాత్ర అమోఘమైనది, వారి ఋణం ఎన్నటికీ తీరనిది అని భావిస్తూ, ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ స్వర్గస్తుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారు కీర్తించు మాటల్లో తల్లి ప్రేమను, ఆమె త్యాగాన్ని, కుటుంబానికి చూపిన అర్ధనారీశ్వర రూపాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భం తల్లిదండ్రుల పట్ల మన గౌరవాన్ని, మన సంస్కృతిలో వారి స్థానం ఎంత పునీతమైనదో గుర్తు చేస్తుందన్నారు.రాజ్ ఠాగూర్ వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంఘసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటిటినుండి జరిగే జన సేవాదళ్ శిక్షణ శిబిరం ప్రారంభానికి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ రాక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ చేవెళ్ల ( జనం రిపోర్టర్ ) : సిపిఐ రాష్ట్రస్థాయి జన సేవాదళ్ శిక్షణ శిబిరం రేపు చేవెళ్ల పట్టణంలో ప్రారంభం అవుతున్నాయి ప్రారంభ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ హాజరవుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారుమాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు గారు ప్రారంభించిన జన సేవాదళ్ కార్యకర్తలు సమాజంలో భారీ విపత్తులు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పుడు వారికి అండగా కమ్యూనిస్టు కార్యకర్తలు అయిన జనసేవ దళ్ కార్యకర్తలు వారికి అండగా నిలబడి అనేక సేవా కార్యక్రమాలు చేస్తారని ఆయన తెలిపారుక్రమశిక్షణ కలిగిన జన సేవాదళ్ కార్యకర్తలు మతోన్మాదముకలు ప్రజల మధ్య చీలికలు తెచ్చి విచ్చిందానికి పాల్పడినప్పుడు మతోన్మాదులకు వ్యతిరేకంగా జనసేవ కార్యకర్తలు నిలబడతారని ఆయన తెలిపారుప్రభుత్వాల ధమనకాండలో గాయపడిన ఉద్యమకారులకు ఉద్యమాలలో నిరంతరం పాల్గొనే నాయకులకు జనసేన కార్యకర్తలు భద్రత వలయంగా నిలబడి సేవచేసే నిబద్ధత కలిగిన కార్యకర్తలే జన సేవాదళ్ కార్యకర్తలని ఆయన హితోపలికారుచేవెళ్ల పట్టణంలో ఆరు రోజుల పాటు జరిగే జనసేన శిక్షణ క్యాంపు కు సిపిఐ రాష్ట్ర అగ్ర నాయకులతో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారువిలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి పాల్గొన్నారు

## : అభివృద్ధి అంటేనే రాజ్ ఠాకూర్, రాజ్ ఠాకూర్ అంటేనే అభివృద్ధి... మార్కండేయ కాలనీ వ్యాపారస్తులు ప్రజలు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 25. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ కి కృతజ్ఞతలు తెలిపిన మార్కండేయ కాలనీ వ్యాపారస్తులు, ప్రజలు. ఎన్నడూ లేని విధంగా రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్.స్థానిక 26 వ డివిజన్ లో అభివృద్ధిలో భాగంగా గత కొన్ని సంవత్సరాల నుండి ప్రమాద భరితంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న భవనాన్ని శనివారం రామగుండం కార్పొరేషన్ వారు కూల్చివేయడం జరిగింది.ఈ ప్రాంత ప్రజలు కోరుకున్న విధంగా అన్ని విధాలుగా రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్న అభివృద్ధి ప్రదాత రామగుండం శాసనసభ్యులు రాజఠాకూర్ మక్కాన్సింగ్ కి కృతజ్ఞతగా, ఇక్కడి వ్యాపారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేసినారు. రోడ్ల అభివృద్ధి కార్యక్రమంలో శాసనసభ్యులు రాజఠాకూర్ మక్కాన్సింగ్ కి మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని వారికి మద్దతుగా తోడుంటామని, ఈ అభివృద్ధి యజ్ఞం నిరంతరం కొనసాగించాలని తెలియజేసినారుకాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గుంపుల తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ దాసరి సాంబమూర్తి పాల్గొనగా, ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,రామాలయ గుడి చైర్మన్ గట్ల రమేష్, మాజీ కార్పొరేటర్ ముస్తఫా, దాసరి ఉమాదేవి, సీనియర్ నాయకులు కొప్పుల శంకర్, లంబు సత్యనారాయణరెడ్డి, చింతల రాజిరెడ్డి, హనుమ సత్యనారాయణ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీతారెడ్డి, ఆడెపు రవి,రాజిరెడ్డి,గడ్డం శ్రీనివాస్,బింద్రం రాజిరెడ్డి, సత్యం, వెంకటరెడ్డి,అలీయా, సురేష్ ఆటో యూనియన్ నాయకులు స్థానిక వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు కార్యక్రమం పాల్గొన్న మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 25. పాలకుర్తి మండలం లోని కుక్కలాగుడూర్ గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు కార్యక్రమం ఎంతో ఘనంగా



నిర్వహించబడింది. స్థానిక ప్రజల భాగస్వామ్యం, భక్తిశ్రద్ధలతో సాగిన ఈ పవిత్ర కార్యక్రమం గ్రామం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, "అమ్మవారి బోనాలు మన సంస్కృతిలో ఒక అద్భుతమైన భాగం. ఈ తరహా సంప్రదాయ కార్యక్రమాలు నూతన తరానికి మానవీయ విలువలు, భక్తిశ్రద్ధల విలువను తెలియజేస్తాయి," అని పేర్కొన్నారు.కార్యక్రమం సందర్భంగా స్థానిక కళాకారులు పోచమ్మ అమ్మవారి పాటలతో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రత్యేకంగా కృషి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, యువత, మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థులు మనాలి ఠాకూర్ ని అభినందించి, వారు సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

## నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు మే 25. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ షాదీ ఖానా పక్కన ఆదివారం అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో , నూతన షాపింగ్ కాంప్లెక్స్ పున: నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ముస్లింల ఆర్థిక పరిపుష్టి కోసం అంజుమన్ కమిటీ అహర్నిశలు పాటుపడాలని కమిటీ సభ్యులకు సూచించారు.అంజుమన్ కమిటీ దినదిన అభివృద్ధి చెందేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అంజుమాన్ కమిటీ అధ్యక్షులు మక్బుల్ బేక్, కమిటీ సభ్యులు, డోనర్స్, మైనార్టీ నాయకులు , కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామా పాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం గ్రామ పాలన అధికారి పరీక్ష ను నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షకు 150 మంది అభ్యర్థులకు గాను 143 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారి పరీక్షకు హాజరు కావడం



జరిగిందని కలెక్టర్ తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రశ్నపత్రాలను సంబంధిత అధికారుల సమక్షంలో సీల్ ఓపెన్ చేశారు.కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ నేహామత్ అలీ లు పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో సిపిఐ బహిరంగ సభ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయండి

### నేదునూరి రాజమౌళి ఆహ్వాన సంఘం అధ్యక్షులు




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : మే 25 హసన్ పర్తి సమాజంలో దోపిడీ పీడన వివక్షత లేని నవ్య సమాజం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ వర్గ పోరాటాన్ని కొనసాగిస్తుందని, దున్నేవానికి భూమి దక్కాలని, కూడు, గూడు, నీడ,ఉపాధి, ప్రతి ఒక్కరికి దక్కాలని 100 సంవత్సరాలుగా నిర్విరామ క్రియాశీల పోరాటాలను కొనసాగిస్తున్న విప్లవ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేదునూరి రాజమౌళి తెలిపారు. ఆదివారం రోజున నార్లాపురం వెంకన్న అధ్యక్షతన ముచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద జరిగిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో గుండ్ల సింగారం రాంపూర్,పెండ్యాల,శాయంపేట,పరకాల, భీమదేవరపల్లి, ఎలకతుర్తి,ప్రాంతాలలో పది సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి నివాస స్థల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని



డిమాండ్ చేసినారు. నేడు హసన్ పర్తి లో డాక్టర్ సోమశేఖర్ హాస్పటల్ నుండి ప్రభుత్వ హైస్కూల్ వరకు ప్రదర్శన నిర్వహించి హైస్కూల్లో సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ కర్రే బిక్షపతి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్య అతిథులుగా చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే జాతీయ కార్యవర్గ సభ్యులు,. తక్కల్లపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి హాజరగుచున్నారని తెలిపారు. సమావేశమునకు ముందు జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగినది. ఈ సమావేశంలో మైసయ్య, బుర్క రాజు,నర్లాపూర్ వెంకట్, ఎల్లయ్య, శ్రీనివాస్,పోశయ్య, రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మృతి పట్ల రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మృతి పట్ల రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు"అహర్నిశలు వార్తల సేకరణలో నిమగ్నమై, సమాజంలోని ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ, ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసిన మునీర్ గారు ఒక అక్షర యోధుడు అని పేర్కొన్నారు. విలక్షణమైన పాత్రికేయ ధైర్యం, నిబద్ధత, నిజాయితీతో వారు విలేకరి వృత్తికి ఓ ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చారు. అందరికి అండగా నిలబడి, నిస్వార్థంగా తన సేవలు అందించారు. సింగరేణి కార్మిక ప్రాంతా పత్రిక రంగానికి ఆయన మరణం తీరని లోటు అన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు శక్తిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్.. ల ఘనంగా జన్మదిన వేడుకలు జరిపిన చేవెళ్లే ఇంచార్జ్ భీమ్ భారత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ మే 25 జనం రిపోర్టర్):నవాబ్ పెట్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు




వెంకటయ్య మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ జన్మ దినోత్సవాల సందర్భంగా శాలువా తో ఘనంగా సత్కరించి వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భీమ్ భరత్ ....మరియు వీరితో పాటుగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి గారు, శ్రీధర్ , ప్రశాంత్ రెడ్డి , రవీందర్ రెడ్డి, కరణం రఘు , కృష్ణ రెడ్డి , శ్రీనాథ్ గౌడ్ , వెంకట్ రెడ్డి , సంజయ్ , నజీర్ , శరత్ రెడ్డి , వెంకట్ రాజు , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

## తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సింగరేణి సకల జనుల సమ్మె కన్వీనర్ ఎండి మునీర్ గారి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు టియుసిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్....



రామగుండం:జనం రిపోర్టర్ :రామగుండం :మే 25. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సకల జనుల సమ్మె సింగరేణి కన్వీనర్, సీనియర్ పాత్రికేయుడు కామ్రేడ్ ఎండి మునీర్ (60) శనివారం అర్ధరాత్రి (ఆదివారం 12. 20 నిమిషాలు) తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గచ్చిబౌలిలోని ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఆయన చివరివరకు పోరాడారు. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రత్యేక వైద్యుల బృందం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మునీర్ కన్నుమూసినట్టు వైద్యులు ప్రకటించారు. సింగరేణిలో ఉద్యోగిగా చేరిన ఆయనను జర్నలిస్టుగా పనిచేసేందుకు అప్పటి సింగరేణి యాజమాన్యం అభ్యంతరం చెప్పడంతో వెనకాముందు ఆలోచించకుండా తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అప్పటినుంచి చివరి వరకు పూర్తికాలం జర్నలిస్టుగా కొనసాగడానికి నిర్ణయించుకున్నారు. అనేక ఉద్యమాలకు మునీర్ వెన్నుదన్నుగా నిలిచారు. తన కలంతో అణగారిన, సింగరేణి ప్రజల సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందించేవారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సందర్భంలో 70వేల మంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మెకు మునీర్ వారిని సమాయత్తం చేశారు. ముందుండి సమ్మెను నడిపించారు. సింగరేణి సకల జనుల సమ్మె కన్వీనర్ గా వ్యవహరించారు. అలాగే సింగరేణిలో విప్లవ సంఘాలతో కలిసి చేసిన పోరా టాలకు ప్రభుత్వాలు ఆయనపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించాయి. ఈ క్రమంలో కొంతకాలం మునీర్ జైలు జీవితం గడిపారు. ఈ నేపథ్యంలో ఆయన లేరనే వార్తతో సింగరేణి ప్రాంతం శోక సంద్రంలో మునిగిపోయింది. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీ య అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికు ల ఇబ్బందులపై జనంసాక్షి కాలమిస్టుగా, ప్రత్యేక ప్రతినిధిగా పనిచేశారు. దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయాలు జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును నిలదీశారు. సింగరేణి ప్రాంతంలో దిక్కుమొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయింది. కామ్రేడ్ ఎండి మునీర్ మరణం పట్ల సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా టియుసిఐ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నది.

## 30న జరిగే సామూహిక వివాహాలకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించండి:తాము సూరిబాబు



రాజవొమ్మంగి, మే 25 జనం రిపోర్టర్:అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కే డి పేట గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏజెన్సీ ప్రాంత నిరుపేద గిరిజన కుటుంబాలకు చెందిన 108 ఆదివాసి జంటలకు సామూహిక వివాహాలు శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు వికాస తరంగణి సంయుక్త నిర్వహణలో ఈ నెల 30వ తేదీన పెద్ద వేడుకగా జరుపుటకు పెద్దలు నిచ్చయించారని కావున గిరిజన మండలాల ప్రజా ప్రతినిధులు,నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించ వలెనని రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం నెలిమెట్ల గ్రామానికి చెందిన దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా కమిటీ సభ్యులు తాము సూరిబాబు కోరారు.



## నావబుపేట ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వర్కోలు రవి ఎన్నిక...

ఉపాధ్యక్షులుగా ఠాగూర్ ధర్మేందర్ సింగ్,

కార్యదర్శిగా పొలవేని సంపత్.. కోశాధికారిగా గూళ్ల సమ్మయ్యలు ఎన్నిక..





చిగురుమామిడి( జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ అన్నదాత ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం గ్రామంలో జరిగిన సమావేశంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా వర్కోలు రవి, ఉపాధ్యక్షులుగా ఠాగూర్ ధర్మేందర్ సింగ్, కార్యదర్శిగా పొలవేని సంపత్,సహాయ కార్యదర్శిగా తంగళ్ళపల్లి మహేష్, కోశాధికారిగా గూళ్ల సమ్మయ్య, సలహాదారుడుగా పొలవేని సాయికృష్ణ,కార్యవర్గ సభ్యులుగా పోతరవేణి సంజీవ్, కర్నాల శ్రీనివాస్,తిరుపతి, హనుమద్ల సురేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.సంతోషంలోనే కాకుండా సంఘ 70మంది సభ్యులకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా ముందుంటామన్నారు.సంఘ సభ్యులు నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు ఠాగూర్ దిలీప్ సింగ్,మాడ శ్రీనివాస్,నారాయణపురం సంపత్,ఠాగూర్ జితేందర్ సింగ్,తిప్పరవేణి

## ఇందుర్తిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

## నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...

ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు...



చిగురుమామిడి( జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000వ 10వ తరగతికి చెందిన దాదాపు 105మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని పెద్ద ఎత్తున సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు




పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు అంతయ్య,రమణయ్య, నారాయణ,ముని ప్రసాద్,రాము, పూర్వ విద్యార్థులు గుడికందుల సంపత్,ఆడెపు ఆంజనేయులు,తాజామాజీ ఉపసర్పంచ్ తోట సతీష్,దుస్స లక్ష్మణ్,కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, చింతపూల సంపత్, బొమ్మగాని రాజశేఖర్ గౌడ్,బందేల శ్రీనివాస్,అప్పల వెంకటయ్య, చెప్పాల సంతోష్ కుమార్, మునిగంటి రమేష్,కనపర్తి నరేంద్ర చారి,బండి మల్లేశం,అల్లంకి సంతోష్,మడ్డి శ్రీనివాస్,తాటిపల్లి మంగ,వేముల స్వప్న,జరీనా, మంతెన సునీత,రహమత్, రజిత స్వప్న,శ్వేత,స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

## బంటారం మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన విమల..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : బంటారం మే 25 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా పరిధిలోని బంటారం మండల పోలీస్ స్టేషన్కు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్సై విమల ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై విమల మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న డైరెక్టుగా తమ పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. గ్రామాలలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి సమస్యలు ఉన్న తమ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసిన ఎడల సమస్యలు పరిష్కరించడానికి ఆమె అన్నారు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే100. నంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలెనని ఆమె అన్నారు. సమాచారం అందిన వెంటనే ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## సీపీఐ (మావోయిస్ట్) పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ ( నంబల్ల) ఎన్కౌంటర్ పై సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి....

ఆపరేషన్ కగార్

వెంటనే నిలిపివేయాలి...

సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్...




రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:మే 25.ఆదివారం ఎన్టిపిసి సెంటర్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు బూటకపు ఎన్కౌంటర్ నిరసిస్తూ, నల్లజెండాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ...మార్చ్ 2026 కల్లా మావోయిస్ట్ పార్టీని నిర్మూలిస్తామని ప్రకటించి మరీ భారత ప్రభుత్వం జరుపుతున్న ఆపరేషన్ కగార్ లో భాగంగా, నిరాయుధంగా ఉన్న ఆ పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ (నంబళ్ళ) కేశవరావుతో పాటు 27 మందిని నారాయణ్ పూర్ ఎన్కౌంటర్లో చంపడం అత్యంత దుర్మార్గమైన విషయం. ఇది ఇరువైపులా మరెంత మారణకాండకు దారి తీస్తుందోనన్న ఆందోళన ఆలోచనాపరులను కలవర పరుస్తున్నది. ఒకవైపు దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, పలు రాజకీయ పార్టీలతో సహా మావోయిస్టులతో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకొని చర్చలు




జరపడం ద్వారా శాంతియుత వాతావరణం నెలకొల్పాలని విజ్ఞప్తులు చేస్తుంటే, ప్రభుత్వం అనాలోచితంగా, విచక్షణ రహితంగా వ్యవహరిస్తుండడం పట్ల తీవ్ర విచారాన్ని కలిగిస్తుంది. ఆపరేషన్ కగార్ పేరిట గత రెండు సంవత్సరాల కాలంలోనే, వివిధ ఎన్కౌంటర్లలో 500 లకు పైగా మావోయిస్టుల, ఆదివాసుల మరణాలు సంభవించడం గమనిస్తే, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య ప్రక్రియల కంటే హింసాయుత, అణచివేత విధానాలకే మొగ్గు చూపుతుండడం ఫాసిస్టు ధోరణి తప్ప మరొకటి కాదు. ఇది దేశ భవిష్యత్ పట్ల పట్టింపు గల ఆలోచనాపరులను ఆందోళనకు గురిచేస్తుంది.ప్రభుత్వాలు మావోయిస్ట్ ఉద్యమం లేవనెత్తిన అంశాలను సానుకూల ధోరణితో అర్థం చేసుకోవడంలో విఫలమై, వారిపై ప్రభుత్వ సాయుధ బలగాలతో అణచివేతకు దిగింది. ఫలితంగా, గత ఆరు దశాబ్దాల కాలంలో వేల సంఖ్యలో మావోయిస్ట్ విప్లవకారులతో పాటు , ప్రభుత్వ బలగాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అమానవీయ, నిచ్చెనమెట్ల కులవ్యవస్థను పునర్నిర్మించడం ద్వారా హిందూ మతాధిపత్య “హిందూ రాష్ట్రా”న్ని నిర్మించాలనుకునే మనువాద, బ్రహ్మణీయ సంఘ్ పరివార్, దాని రాజకీయ సంస్థ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కూడా నక్సలైట్ ఉద్యమాన్ని శాంతి భద్రతల కోణం నుండే చూస్తున్నాయి. మతాన్ని, రాజకీయాన్ని మల్టీనేషనల్ కార్పోరేట్ సంస్థలతో కలగలిపిన బీజేపీ, మధ్యభారతం లోని లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపదను విదేశీ కంపెనీలకు 31, మార్చి, 2026 తర్వాత ధారాదత్తం చేయక తప్పని ఒత్తిడిని ఎదుర్కొంటుంది. అందుకు ఆదివాసులను మధ్య భారత, దండకారణ్యం నుండి ఖాళీ చేయించక తప్పదు. అందుకు రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు సంక్రమించిన ఐదవ షెడ్యూల్ రక్షణలను, పెసా -1996, అటవీ హక్కుల చట్టం -2006, 1/70 లాంటి దేశీయ చట్టాలతో పాటు అంతర్జాతీయ ఆదివాసీ హక్కుల పత్రం నియమాలను ఉల్లంఘించిన అపఖ్యాతి రాకుండా, దేశీయంగా , వెల్లువెత్తుతున్న ఆదివాసీ, పర్యావరణ, ప్రజాస్వామిక ఉద్యమాలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది.అందుకు మావోయిస్ట్ పార్టీ ఒక సాకు మాత్రమే. ఇప్పటికే, బహుళజాతి కంపెనీలకు ఛత్తీస్గఢ్, ఒడిషా, మహారాష్ట్ర.తదితర ఆదివాసీ ప్రాంతాలలోని లక్షల కోట్ల ఖనిజ నిక్షేపాలను అప్పగించడానికి చేసుకున్న వందలాది ఒప్పందాలకు వ్యతిరేకంగా, శాంతియుత మార్గాలలో ఆదివాసీ ప్రజానీకం తమ జీవించే హక్కు కోసం, జల్, జంగల్, జమీన్ ల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నారు. సంస్థలను నిషేధించి, నాయకత్వాలను ఊపా లాంటి అక్రమ కేసులలో జైళ్లకు పంపినా డజన్ల సంఖ్యల్లో వేలాది మందితో నిరసన శిబిరాలను కొన్నేళ్ళుగా కొనసాగిస్తున్నారు. వాటిని అణచివేసే ఉద్దేశంతోనే మావోయిస్ట్ పార్టీని ఆ ప్రాంతంలోని అభివృద్ధికి ఆటంకంగా పేర్కొంటూ,ఆపరేషన్ కగార్ ను అత్యంత దుర్మార్గంగా, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ, ప్రజాస్వామిక, నైతిక విలువలను కాలరాస్తూ ఆదివాసీ ప్రాంతాలలో కొనసాగిస్తున్న దమనకాండను వెంటనే నిలిపివేయాలని ఎన్కౌంటర్ పై సెట్టింగ్తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, గూడూరు వైకుంఠం, మార్త రాములు, కలవల రాయమల్లు, సురేష్, సునీత, మల్లేష్, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి వీక్షించిన రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ శాసనసభ్యులు మర్తినేని ధర్మారావు



-హసన్ పర్తి మండలంజనం రిపోర్టర్:ఈ రోజు హసన్ పర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి మన్ కీ బాత్ 122వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని వీక్షించిన రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ శాసనసభ్యులు మర్తినేని ధర్మారావు వీరితో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, మేకల హరి శంకర్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి,మండల కార్యదర్శి దాది




మధుసూదన్, సీనియర్ నాయకులు చేకిలం రాజేశ్వరరావు, మట్టెడ సుమన్, పెద్దమ్మ నరేష్,మారం కుమార్, పెద్దమ్మ కుమారస్వామి,మారం రాజేష్ తదితరులు పాల్గొన్నారు ఈ రోజు మన్ కీ బాత్ ప్రధాన బుల్లెట్ పాయింట్లుఆపరేషన్ సిందూర్ భారత రక్షణ శక్తిగిర్ అటవీ సింహాల పెరుగుదలసిక్కిం నేసకళకు ఆధునిక మేళితంజీవన్ జోషి ప్రతిభకు ప్రేరణవ్యవసాయ డ్రోన్ డిడీలుఅంతర్జాతీయ యోగా దినోత్సవంతేనె ఉత్పత్తి స్వీట్ రివల్యూషన్స్కూల్లలో ఆరోగ్యకర అలవాట్లుఐటిబిపి శిఖర శుభ్రత మిషన్పేపర్ రీసైక్లింగ్లో స్టార్టప్లుఖేలో ఇండియా క్రీడా అభివృద్ధిఆయుర్వేద ప్రోత్సాహంవీటి గురించి గౌరవనీయులు ప్రధానమంత్రి మోదీ గారు రోజు మన్ బాత్ లో ప్రస్తావించారు.

## రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టాలని నిరసనకు దిగిన బిజెపి నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధిజనం రిపోర్టర్:మిట్ట నందిమల్ల,ఈర్లదిన్నె చింతరెడ్డి పల్లె, చంద్రఘడ్, నందిమల్ల అలాగే ధర్మాపురం రోడ్లకు మరమతులు చేపట్టాలని ఆదివారం మండల బిజెపి నాయకులు నిరసన చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చి మరిచారని శిలాపలకతోనే సరిపెట్టారని ఆరోపించారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధిలేదని బిజెపి మండల అధ్యక్షురాలు మంగా లావణ్య ఆరోపించారు. రోడ్డు మార్గం ప్రయాణికులకు వాహనాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అమరచింత మండలంలోనిచంద్ర ఘడ్ స్టేజినుండి నందిమల్ల వరకు రోడ్డు వేస్తామని శిలాఫలకాలు ఓపెనింగ్ చేసి శిలాఫలకాలకేపరిమితం చేసి ప్రజలను మభ్య పెట్టారని ఆమె అన్నారు. ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టలేదని ఆరోపించారు.ధర్మపురం రోడ్డు హడావిడిగా శిలాఫలకాలు వేసి హంగామా సృష్టించారని ఇంతవరకు రోడ్డు పనులు ప్రారంభం కాలేదని అన్నారు.మస్తిపురం గ్రామంలో కోటిరూపాయలతో సీసీ రోడ్డు భూమి పూజ ఓపెనింగ్ కి పరిమితం చేసి ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అధికారులు ఎమ్మెల్యే స్పందించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మునీర్ భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్.....



రామగుండంజనం రిపోర్టర్:రామగుండం:మే 25. మంచిర్యాల లో “సీనియర్ జర్నలిస్టు మునీర్ భౌతికకాయాన్ని వారి నివాసం వద్ద సందర్శించి నివాళులర్పించిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ , ఆయన మరణంపై సంతాపం వ్యక్తం చేశారు. వారితో పాటు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు



నరసింహ రెడ్డి, ధర్మపురి , కంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ , వైస్ ప్రెసిడెంట్ కలవెన శ్యామ్ , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ , మైనింగ్ స్టాఫ్ నాయకులు తిరుపతి రాజు, వైస్ ప్రెసిడెంట్ దాస్ , వైస్ చైర్మన్ దేవి భూమయ్య, పానుగంటి వెంకటస్వామి , శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు .

## అనాధ ముస్లిం యువతి వివాహానికి ఆయుర్వేద వైద్యులు రూ 20000 ఆర్థిక సహాయం



ఎటపాక (జనం రిపోర్టర్) :తల్లి తండ్రి నీ చిన్నతనంలో కోల్పోయి అనాధ గా పెరిగిన సన అనే ముస్లిం యువతి నిఖా కు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసిటి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ ఆదివారం రూ. 20000 అందజేశారు. బూర్గంపహాడ్ మండలం గౌతమ్ పూర్ కాలనీకి చెందిన షేక్ హమీద్ కుమార్తె సనా నిఖా వివాహము జూన్ రెండవ తేదీన జరుప నిశ్చయించినారు. పెళ్లి ఖర్చులకు గాను జమాల్ ఖాన్ను సహాయం కోరగా తన ట్రస్ట్ ద్వారా పైకాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెకె సెట్ సభ్యులు ఎండి జావేద్, తదితరులు పాల్గొన్నారు.

# నిశ్శబ్దంలో కలిసిపోయిన వీరోచిత గాథ??



జననం రిపోర్ట్ సిటీ ఇంచార్జ్జి అనిల్ కుమార్. 25 :పహల్గామ్ దాడి గుర్తుందా?హిందూ ప్రయాణికుల పేరు, మతం అడిగి ఉగ్రవాదులు వారిని చంపిన ప్రదేశం. అందులో పొరపాటున ఒక ముస్లిం కూడా చంపబడ్డాడు –కాబట్టిమొత్తం ప్రభుత్వ వ్యవస్థ, లిబరల్ మీడియా అతని కోసం భావోద్వేగ కవరేజ్ చేశాయి. వార్తాపత్రికల్లో ఇంటర్వ్యూలు, మీడియా స్టూడియోల్లో కన్నీళ్లు, ప్రభుత్వం నుంచి పరిహారం కూడా లభించాయి.కానీ...కేవలం మూడు రోజుల కిందటదాదాపు 200 మంది ముస్లింల ప్రాణాలను కాపాడిన ఆ అద్భుత వీరుడి పేరు ఎక్కడైనా విన్నారా? ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుల ట్వీట్లలో ఎక్కడైనా చూశారా? ఈ పేరు ఇప్పుడు దేశం నలుమూలలా మారుమోగాల్సిన పేరు. కానీ, ఒక దురదృష్టకరమైన నిశ్శబ్దం ఆ వీరుడి ధైర్యాన్ని కప్పేసింది.ఎందుకంటే...ఈ దేశంలో అతని గుణం కాదు, అతని కులం, మతం మాత్రమే లెక్కలోకి వస్తాయి!సరే... ఇక్కడ కథ వేరే ఉంది... దాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి పూర్తి వ్యాసం చదవండి...????నిశ్శబ్దంలో పాతిపెట్టబడిన ఆ ధైర్యవంతుడైన హీరో: కెప్టెన్ పంకుల్ నాగ్!మూడు రోజుల కిందట,ఢిల్లీ నుంచి శ్రీనగర్ వెళ్తున్న ఇండిగో విమానం 62142, ఊహించని వడగళ్ల బీభత్సంలో చిక్కుకుంది. విమానం ముందు భాగం ఛిద్రమైంది. పైలట్, కెప్టెన్ పంకుల్ నాగ్, అత్యవసర పరిస్థితిని ప్రకటించి... ఆ తర్వాత ఒక అద్భుతాన్ని ఆవిష్కరించాడు! అతడు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా...ఎటువంటి ప్రాణనష్టం లేకుండా, ఒక్క గాయం కూడా లేకుండా, ఆ విమానాన్ని శ్రీనగర్ విమానాశ్రయంలో సురక్షితంగా దించాడు. 227 మంది ప్రయాణికుల ప్రాణాలు ఆయన ధైర్యం, చాకచక్యం వల్లే రక్షించబడ్డాయి– వారిలో ఎక్కువగా కాశ్మీరీ ముస్లింలు మరియు కొంత మంది ఎంపీలు ఉన్నారు.మరి,ఇప్పుడు కెప్టెన్ పంకుల్ నాగ్, వందల మంది ప్రాణాలను కాపాడినా ఆయన పేరు కూడా ప్రస్తావించడం లేదు!ఈ మౌనం వెనుక దాగున్న భయం ఏమిటి?కొందరు అంటారు–"ప్రాణాలు కాపాడటం అతని విధి కదా? అందులో గొప్ప ఏముంది?" అని. కాదు, ఇక్కడ విధి కాదు, అన్యాయం చర్చనీయాంశం! ఒకవేళ ఆ పైలట్ ముస్లిం అయి ఉంటే...ఈపాటికి మీడియాలో ప్రతి నిమిషం బ్రేకింగ్ న్యూస్‌లు హోరెత్తి ఉండేవి. మంత్రులు వరుస ట్వీట్లతో సోషల్ మీడియాను నింపేసేవారు. వార్తాపత్రికల మొదటి పేజీల్లో అతని ఫోటోలు ప్రముఖంగా కనిపించేవి. ప్రతి న్యూస్ ఛానెల్ అతన్ని 'దేశ వీరుడు' అని నినదించేది!కానీ... ఇప్పుడు మహా మౌనం అలుముకుంది. ఎందుకంటే, రక్షించినవాడు హిందువు కాబట్టి! అధికారుల మౌనం, మీడియా నిర్లక్ష్యం ఎందుకు ఈ వివక్ష?నేను ప్రభుత్వ మద్దతుదారుడినే అయినా, కొన్ని ప్రభుత్వ విధానాలను విమర్శించడంలో వెనకాడను. ఇప్పుడు చూడండి: ప్రభుత్వం ట్వీట్ చేయలేదు, మంత్రులు నోరు మెదపడం లేదు, ఎయిర్‌లైన్ కూడా ఆయన పేరును దాచిపెట్టింది. మీడియా గురించి చెప్పనక్కర్లేదు, అసలు ఏమీ జరగనట్లే వ్యవహరిస్తోంది. ఎందుకంటే కెప్టెన్ నాగ్ హిందువు కాబట్టి! ఈ దేశంలో ఒక హిందువు ప్రశంసలు పొందే ముందు పదిసార్లు ఆలోచించాలి, లేకపోతే ముస్లింలు కోపంగా ఉంటారు.ఇదే దేశమా తన సైన్యానికి, పైలట్లకు, ధైర్య సైనికులకు సెల్యూట్ చేసేది? అయితే దాని మీడియా, దాని ప్రతిపక్షం మరియు ఈ దేశంలోని కొన్ని ప్రభుత్వాలు ఎందుకు ఇంత క్రూరంగా ఉన్నాయి?హిందువులు నిజంగా రెండవ తరగతి పౌరులా?మరియు అతిపెద్ద ప్రశ్న–మీడియా మరియు వ్యవస్థ 'లౌకిక నిర్మాణం' కూలిపోతుందని భయపడుతున్నందున, ఈ దేశంలో ఒక హిందువు ధైర్యం ఇప్పుడు నిశ్శబ్ద చీకటిలో అదృశ్యమవుతుందా?కెప్టెన్ నాగ్ మతం అడగలేదు, పేరు అడగలేదు.అతను తన ధర్మాన్ని నెరవేర్చాడు. కాశ్మీర్‌లో ముస్లిం ప్రయాణికులపై పెద్ద ప్రమాదం పొంచి ఉన్న సమయంలో ఇది జరిగింది. కానీ ఈ దేశ వ్యవస్థ ఏం చేసింది? దాని మౌనంలో సిగ్గు ఉంది, మరియు అది వివక్ష యొక్క దుర్వాసనను వెదజల్లుతోంది!ఇక్కడ ఉగ్రవాదుల మతం చెప్పడానికి వెనుకాడతారు, కానీ రక్షకుడి మతానికి భయపడతారా? ఈ పోస్ట్ ఒక తీవ్రమైన హెచ్చరిక! భారతదేశం ఇప్పుడు తన హిందూ పుత్రులను గుర్తించాలి, వారికి గౌరవం ఇవ్వాలి. లేకపోతే, ఒక రోజు వస్తుంది ధైర్యం కూడా మతాన్ని చూసే రోజు!మీరు ప్రభుత్వ మద్దతుదారులు అయినా సరే, మీరు తప్పకుండా గళం విప్పాలి!ఈ పోస్ట్‌ను లైక్ చేసి, షేర్ చేసి భారత మీడియా, ప్రభుత్వం, ప్రతిపక్షాలకు...వారి ద్వంద్వ నీతిని భారత దేశంలోని ప్రతి హిందువు గమనిస్తున్నాడని తెలియజేయాలి!ఇప్పుడు నిర్ణయం మీదే– మీరు కూడా మౌనంగా ఉంటారా??

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి..

**ఎల్లమ్మ తల్లికి పట్టు వస్త్రాలను అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి...**




చిగురుమామిడి( జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామంలో గత వారం రోజులుగా జరుగుతున్న శ్రీరేణుక ఎల్లమ్మ జాతరలో భాగంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డితోపాటు మంత్రి పొన్నం అత్యంత సన్నిహితుడు పొన్నం సత్యం, మంత్రి పర్సనల్ పిఏ కటకం వెంకటరమణలు ఎల్లమ్మ తల్లి దర్శించుకుని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు అమ్మవారికి పట్టు వస్త్రాలను గౌడ సంఘం ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు చిలువేరి శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,మాజీ జెడ్పిటిసి అందే స్వామి,మాచర్ల అంజయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి పైడిపేల్లి వెంకటేష్,మాజీసర్పంచ్ గోలి బాపిరెడ్డి,అందే చిన్నస్వామి,మాజీఉపసర్పంచ్ సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మార్క రాజు గౌడ్,మండల కొమురయ్య,ఎనగదుల రాజు,గజ్జల రాములు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మావోయిస్టుల ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చే సమగ్ర విచారణ జరిపించాలి...

**విలేకరుల సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి...**




చిగురుమామిడి(జనం రిపోర్టర్):కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ పేరుతో చత్తీస్గఢ్,తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లో మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడం సరైంది కాదని,ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి చే సమగ్రమైన విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, అంతరాలు లేని సమ,సమాజ నిర్మాణం కోసం,పేదల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడం సరైనది కాదని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతుందని పేదవాడి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని,ఉద్యోగ ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలంచెందారని ఆరోపించారు. కార్పొరేట్ బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు.పేదల కోసం పనిచేసే మావోయిస్టులను అంత%శీ% చేస్తున్నారని పేదల డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న మావోయిస్టులపై బీజేపీ ప్రభుత్వ ధమనకాండను మేధావులు, అభ్యుదయవాదులు ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. గత మూడు నాలుగు దఫాలుగా మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమని లేఖలు పంపినప్పటికీ బిజెపి ప్రభుత్వం, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మొండిగావ్యవహరించడం సరికాదన్నారు. చత్తీస్ గడ్ రాష్ట్రంలో జరిగిన ఎన్ కౌంటర్ పై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి చే విచారణ జరిపించాలనీ చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా అభివృద్ధి కుంటుపడిందని తక్షణమే గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కరీంనగర్ జిల్లా 23వ మహాసభలు ఈనెల 27,28వ తేదీలలో కరీంనగర్ లోని మధు గార్డెన్ లో జరుగుతాయని మహాసభల విజయవంతం కొరకు కరపత్రాన్ని సీపీఐ జిల్లా,మండల నాయకులు ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరవుతున్నారని, మహాసభల విజయవంతం కోసం పార్టీ ఎంపిక చేయబడినప్రతినిధులంతా హాజరుకావాలని వారు కోరారు.

## అభివృద్ధి పనులపై సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష సమావేశం...



రామగుండం:( జనం రిపోర్టర్):రామగుండం:మే 25. రామగుండం సింగరేణి సంస్థ అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అభివృద్ధి పనుల విషయంలో ఇల్లందు గెస్ట్ హౌస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆదివారం సింగరేణి సంస్థ జీఎం లలిత్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ప్రధానంగా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, ఇంటర్నల్ రోడ్లు, తాగునీటి కోసం రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ వాటర్ నిర్మాణ పనులు, జనగామ, బస్టాండ్ తదితర ప్రాంతాలలో రోడ్లు, లైటింగ్స్ విషయమై అధికారులతో ప్రస్తావించారు. అంతేకాకుండా మురుగు నీటిని శుభ్రం చేసే ఎస్టిపి ల నిర్మాణం విషయంలో పురోగతిపై చర్చించారు.గ్రామాల అభివృద్ధి, ప్రధాన రోడ్ల నిర్మాణపు



పనుల గురించి ప్రస్తావించారు.అదేవిధంగా ముస్లింలకు సంబంధించిన కబ్రిస్తాన్ నిర్మాణ పనుల గురించి చర్చించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

## పనులు మాటల్లో కాదు చేతల్లో కనపడాలి: గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్.



గుంటూరు:( జనం రిపోర్టర్):పారిశుధ్య నిర్వహణపై కార్పొరేటర్లకు పెమ్మసాని దిశా నిర్దేశం.మేయర్, ఎమ్మెల్యేల సమక్షంలో నగరాభివృద్ధిపై ప్రత్యేక సమావేశం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, డ్రైన్లలో సిల్టు తొలగింపు, కుక్కల బెడద సమస్యకు పరిష్కారం తీసుకురావాలి. మాటలు కాదు చేతలతో గుంటూరు ప్రజలకు పరిష్కారం చూపాలి. నెల రోజుల్లోపు గుంటూరులో టిడిపి మార్క్ అభివృద్ధి కనపడాలి.అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు చెప్పారు. నగరంలో ఎదురవుతున్న పారిశుధ్య సమస్యలు, కార్పొరేషన్ సంబంధిత అంశాలపై పెమ్మసాని గారి క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం ఆదివారం జరిగింది.



మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని) ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ అహ్మద్ తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ...శానిటరీ వర్కర్లతో పని చేయించుకోవడం, నిత్యం పారిశుధ్య పనులపై ప్రత్యేకంగా రెండు గంటలు దృష్టి సారించాలని కార్పొరేటర్లకు ఆయన సూచించారు. నగరంలో కుక్కల బెడదకు గాని, డ్రెయిన్ల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు గాని కమీషనర్ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు మేయర్ గారికి కూడా తెలియజేయాలని చెప్పారు. మేయర్ గారు తక్షణమే స్పందించి పరిష్కారం చూపడానికి సిద్ధంగా ఉన్నారని, శానిటరీ వర్కర్లను సమన్వయం చేసుకోవడంలోనే అసలు పరిష్కారం లభిస్తుందని వివరించారు. కాగా తమ తమ డివిజన్లో వర్కర్లు తక్కువగా ఉన్న కారణంతో పారిశుధ్య నిర్వహణ ఆలస్యం అవుతుందని, కొందరు కార్పొరేటర్లు మేయర్ కి అలాగే పెమ్మసాని కి తెలియజేశారు. అయితే సమస్యను కూలంకషంగా చర్చించి ఏఏ వార్డులకు, ఎంతెంతమంది వర్కర్లు కావాలని అంశంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని పెమ్మసాని గారు మేయర్ గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే ప్రతి నెల ఇదే తరహాలో కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించి గుంటూరును ది బెస్ట్ ప్లేస్ సిటీగా మార్చే బాధ్యతను ప్రతి ఒక్కరు బాధ్యతగా చేపడతామని పెమ్మసాని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోతురాజు సమత, నూకవరపు బాలాజీ, కొమ్మినేని కోటేశ్వరరావు, మానం పద్మశ్రీ తదితర టిడిపి, జనసేన కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన గ్రామ పాలన అధికారి పరీక్షలు ......

రామగుండం:( జనం రిపోర్టర్):–అదనపు కలెక్టర్ డి.వేణు...రామగుండం:మే 25. పెద్దపెల్లి జిల్లాలో గ్రామ పాలన అధికారి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.ఆదివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్ద కాల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, గ్రామ పాలన అధికారి పరీక్షలకు పెద్దపల్లి జిల్లాలో 90 మంది అభ్యర్థులు హాజరవు కావాల్సి ఉండగా 82 మంది అభ్యర్థులు హాజరయ్యారని, పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నాలరు.

## ప్రజల గుండెల్లో దడ పుట్టిస్తున్న వానలు.....



పొన్నూరు మే 25 .జనం రిపోర్టర్: సాధారణంగా ఈ భూమిపై వర్షాకాలం , వేసవికాలం, శీతాకాలం మూడు కాలాలు వస్తూ ఉంటాయి. పూర్వం ఏ కాలానికా కాలం పరిభ్రమిస్తున్న తరుణంలో భూమిపై జీవరాసులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రకృతిని ఆస్వాదిస్తూ కాలం గడిపేస్తూ ఉంటాయి. ఏ కాలానికి కాకాలం పరిభ్రమిస్తూ ప్రకృతి సౌందర్యాలను వెదజల్లుతూ ఉంటాయి. వేసవి ఎండ వేడిమి కూడా ఓ అహ్లాదమే.. శీతాకాలం లో ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో తెర మంచు పరిచి సౌందర్యాలను ఆరబోస్తూ జీవరాసులకు నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా వర్షాకాలంలో ఎండిన మోడులు చిగురుస్తూ ప్రకృతిలో కోట్లాది జీవరాసులకు ప్రాణం పోస్తుంది. గత దశాబ్దం పైబడి గ్లోబల్ వార్మింగ్ పెరిగి కాలంతో పని లేకుండా ఎక్కడపడితే అక్కడ అకాల వర్షాలు కురుస్తున్నాయి.అర్ధ దశాబ్దం నుండి వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రధానంగా వర్షాలు పడే సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన పిడుగులు పడటం వలన ప్రాణ నష్టం తరచుగా జరుగుతుంది. కొద్దిపాటి వర్షానికే తీవ్ర గాలులతో పెద్ద పెద్ద శబ్దాలతో ఉరుములు మెరుపులు పిడుగులు పడటం పరిపాటిగా మారింది. మెరుపులు ఉరుములు రావటంతో ప్రజలు వర్షం పడటం దేవుడు ఎరుకా .. ఎక్కడ పిడుగులు మీద పడతాయోనని నిద్రలేమి రాత్రులు గడుపుతున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో పిడుగుపాటుకు ప్రజలు బలవుతున్నారు. సాధారణ వర్షపాతం లో కూడా ఉరుములు మెరుపులు పిడుగులు పడటం ప్రకృతి వైపరీత్యాలకు కారణం ఎవరు? ప్రపంచీకరణలో ప్రకృతికి ప్రాధాన్యత ఇవ్వకనే అని చెప్పకనే చెప్పాల్సి వస్తుంది. మొక్కలు నాటండి పర్యావరణ సమతుల్యతను కాపాడండి.

## చికెన్ వ్యర్థాలు అక్రమ తరలింపు కోడి వ్యర్థాల వ్యాను అదుపులో తీసుకున్న ఎస్సై రామలింగేశ్వర రావు



ఏలేశ్వరం, మే 25, ( జనం రిపోర్టర్) చేపల చెరువులలో అక్రమంగా కోడి వ్యర్థాలను కలుపుతూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న వారిపై ఏలేశ్వరం పోలీసులు




చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు తెలిపిన వివరాల మేరకు. మండలంలోని చేపల చెరువులోకి వ్యాన్లో కోడి వ్యర్థాలు తరలించి కలుపుతున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించగా ఏపీ 39 యూ కె 9265 కోడి వ్యర్థాలను అక్రమంగా తరలిస్తుండగా తిరుమాలి వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. విషయాన్ని ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు కు, మత్యశాఖ తనిఖీ ఇన్స్పెక్టర్ బి రాజేంద్ర కుమార్ కు తెలిపి వ్యాన్ లో ఉన్న చికెన్ వ్యర్థాలను గోయి తవ్వి పాతిపెట్టమన్నారు. చెరువుల్లో చేపలు త్వరగా పక్వానికి రావడానికి కోడి వ్యర్థాలు కలపడం వలన ఆ చేపలు తిన్న ప్రజలు అనారోగ్యం బారిన పడతారన్నారు. ఇకపై ఎవరైనా చికెన్ వ్యర్థాలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చాట్రాయి టిడిపి మండల పార్టీ అధ్యక్షునిగా ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షునిగా పానుగళ్ళ కోటేశ్వరరావు.....





చాట్రాయి,( జనం రిపోర్టర్):ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండల టిడిపి పార్టీ అధ్యక్షునిగా ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన ఇజ్జిగాని వెంకటేశ్వరరావుని ఆరుగొలనుపేట గ్రామ కమిటీ అధ్యక్షునిగా పానుగళ్ళ కోటేశ్వరరావు పేర్లను ఖరారు చేసినట్లుగా అధికారికంగా ప్రకటన రాకపోయినప్పటికీ విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనితో ఇజ్జిగాని వెంకటేశ్వరరావుకు, అభినందనలు, శుభాకాంక్షలు వెల్లు వెత్తుతున్నాయి. టిడిపి రాజకీయ చరిత్రలో ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన ఇజ్జిగాని వెంకటేశ్వరరావుకు ఎటువంటి వివాదాలు లేని అజాతశత్రువుగా పేరుంది అభిప్రాయ సేకరణలో ఎక్కువ మంది సూచించిన పేరుగా సమాచారం ఇటువంటి వ్యక్తిని పార్టీ సీనియర్ నాయకుల అండతో మండల పార్టీ అధ్యక్షునిగా అధిష్టానం ఖరారు చేయటం పార్టీకి శుభసూచకమని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు చాట్రాయి మండలంలో అధిక సంఖ్యలో బీసీలు వుండడంతో టిడిపి పార్టీకి మరింత బలం చేకూరుతుందని రాజకీయ వర్గాల అభిప్రాయం.

## మన మన్సూరాబాద్ డివిజన్



సిటీ ఇంచార్జ్జి అనిల్ కుమార్( జనం రిపోర్టర్): పరిధిలోని వీరన్న గుట్ట కాలనీలో నేడు ఉదయం పర్యటించడం జరిగింది. కాలనీ పరిధిలోని పార్కు స్థలం అభివృద్ధికై, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నా సొంత నిధులతో మట్టి తోలించి, అట్టి స్థలాన్ని సద్రం చేయిస్తున్న పనులను, కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించి, ప్రస్థుత పనుల ఖర్చుల నిమితం 30,000/- రూపాయలు వారికి అందివ్వడం జరిగింది. ఎంతో మందికి ఉపయోగపడే ఈ పార్కు ఏర్పాటుకై నా వంతు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. అలాగే చుట్టుపక్కల కాలనీల డ్రైనేజీ సమస్య తీర్చడానికి నిర్మిస్తున్న డ్రైనేజీ ఔట్లెట్ నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరిగింది.ఈ పర్యటనలో వీరన్నగుట్ట వాసులు నా దృష్టికి తీసుకువచ్చిన కాలనీ సమస్యలను, మన ప్రియతమ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.మీ జక్కిడి రఘువీర్ రెడ్డిపార్టీ – మన్సూరాబాద్ డివిజన్



## మహారాష్ట్రను చేరుకున్న నైరుతి రుతుపవనాలు : ఐఎండి



న్యూఢిల్లీ : నైరుతి రుతుపవనాలు మహారాష్ట్రను చేరుకున్నాయని, రాబోయే రెండు మూడురోజుల్లో ముంబయి సహా మరికొన్ని ప్రాంతాలకు విస్తరిస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఆదివారం తెలిపింది. రుతుపవనాలు ఆదివారం అరేబియా మహాసముద్రం, కర్ణాటక, గోవా, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, ఉత్తర బంగాళాఖాతం మరియు మిజోరంలోని కొన్ని ప్రాంతాలు, మణిపూర్, నాగాలాండ్‌లలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయని ఐఎండి పేర్కొంది. రాబోయే మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, ముంబయితో సహా మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలు, బెంగళూరుతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడులోని మిగిలిన ప్రాంతాలు, పశ్చిమ-మధ్యమరియు ఉత్తర బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలు, ఈశాన్యరాష్ట్రాల్లోని మరికొన్ని ప్రాంతాలకు తుఫాను ముంచుకువచ్చేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వెల్లడించింది. రుతుపవనాలు ఉత్తరాదిన దేవ్‌గడ్, బెలగావి, హవేరి, మాండ్య, ధర్మపురి, చెన్నై, ఐజ్వాల్, కొహిమా గుండా పయనిస్తున్నాయని తెలిపింది. రుతుపవనాలతో మహారాష్ట్రలోని కోస్తా తీర ప్రాంతాలు కొంకణ్ మరియు ముంబయిలలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపింది. 2009లో మే 23న కేరళకి చేరుకున్న రుతుపవనాలు, ఈ ఏడాది మరోసారి ముందుగా మే 24న భారత్‌ను పలకరించాయి. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1నాటికి కేరళను తాకి, జులై నాటికి దేశం మొత్తం విస్తరిస్తాయి.

## పహల్గాం ఉగ్రదాడి బాధితులపై బిజెపి ఎంపి వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి బాధితులపై బిజెపి ఎంపి రామ్‌చందర్ జాంగ్రా వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని కాంగ్రెస్ పేర్కొంది. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ ఆదివారం ప్రకటించింది. బిజెపి ఎంపిని పదవినుండి తొలగించాలని, ఈ విషయంలో ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలని ఆదివారం డిమాండ్ చేసింది. పహల్గాం ఘటన, ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై మధ్యప్రదేశ్ మంత్రి విజరుషా, ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డాలు అనుచిత, గర్హణీయ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం బాధితులను, సాయుధ దళాలను అప్రతిష్టపాలు చేయడానికి బిజెపి నేతలు ఒకరితో ఒకరు పోటీపడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. బిజెపి ఎంపి రామ్‌చందర్ జాంగ్రా సిగ్గుచేటు ప్రకటన మరోసారి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిల సంకుచిత మనస్తత్వాన్ని బయటపెట్టిందని ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన నావికాదళ అధికారి భార్యను సోషల్‌మీడియాలో ట్రోల్ చేశారని, అప్పుడు కూడా ప్రధాని మౌనంగా ఉన్నారని అన్నారు. " ప్రధాని మోడీజీ.. మీ నరాల్లో సిందూరం ప్రవహిస్తోందని మీరు అంటున్నారు. అలాంటపుడు మహిళల గౌరవానికి భంగం కలిగే అసభ్యకరంగా మాట్లాడుతున్న మీ నాయకులను ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. బిజెపి భారత సైన్యాన్ని మరియు అమరవీరులను నిరంతరం అవమానిస్తున్నారని, ఇది వారి సంకుచిత, నీచమైన మనస్తత్వాన్ని వెల్లడిస్తుందని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ మండిపడ్డారు. జంగ్రా చేసిన ఈ సిగ్గుచేటు ప్రకటన, అధికార గర్వంతో ఉన్న బిజెపి సంకుచిత మనస్తత్వాన్ని చూపుతోందని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో భద్రతా లోపాన్ని ఎత్తిచూపడానికి బదులుగా బిజెపి ఎంపి అమరవీరులను, వారి భార్యలను నిలదీస్తున్నారని అన్నారు. విజరుషా, దేవ్డాలపై బిజెపి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, తాజా ప్రకటన తీవ్ర అభ్యంతరకరం అని అన్నారు. ప్రధాని మోడీ, బిజెపి నాయకత్వం మౌనం వహించడాన్ని ఈ ప్రకటనలకు మౌనంగా ఆమోదం తెలిపినట్లుగా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించారు. ఈ సిగ్గుచేటు ప్రకటనకు ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఎంపిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడికి గురైన పర్యాటకులు పోరాటం చేసి ఉండాల్సిందని, భర్తలను కోల్పోయిన మహిళలు యోధుల్లాగా వ్యవహరించాల్సిందని శనివారం జాంగ్రా అనుచిత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పర్యాటకులు అగ్ని వీర్ శిక్షణ పొంది ఉంటే మరణాల సంఖ్య తక్కువగా ఉండేదని, మహిళల్లో యోధుల స్ఫూర్తి లోపించిందని అన్నారు.

## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై స్పందించిన కెటిఆర్



హైదరాబాద్: తెలంగాణలో మొదటిసారిగా జరుగుతున్న మిస్ వరల్డ్-2025 పోటీల నుంచి వైదొలగుతున్నట్లు మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆమె ఈ పోటీల నిర్వహణపై సంచలన ఆరోపణలు చేశారు. నిర్వహకులు పోటీదారులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని. తాను వేశ్యననే భావనను కలిగేలా పరిస్థితులు నిర్వాహకులు ప్రవర్తించారని బాంబు పేల్చారు. దీంతో ఈ వివాదం తీవ్ర రూపం దాల్చింది. మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఆరోపణలపై కెటిఆర్ స్పందించారు. మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎక్స్ వేదికగా కెటిఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉందని ఆయన అన్నారు. తెలంగాణలో మహిళలను గౌరవిస్తామని.. వారి అభివృద్ధికి సమాన హక్కులు కల్పిస్తామని తెలిపారు. రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి మహిళలు పుట్టిన నేల ఇది అని ఆయన అన్నారు. మహిళలకు అవమానం జరగడాన్ని తెలంగాణ అంగీకరించదు.ఒక ఆడపిల్ల తండ్రిగా ఇలాంటి అనుభవాలు జరగకూడదని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## పోను అని చెప్పి.. అందరికంటే ముందే పోయి కూర్చుండు



హైదరాబాద్: కాంగ్రెస్, బిజెపి పార్టీలపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో నీతి ఆయోగ్ మీటింగ్‌ని బాయ్‌కాట్ చేస్తున్నామని చెప్పి.. ఇప్పుడు అందరికంటే ముందే పోయి అక్కడ కూర్చున్నాడని హరీష్ రావు మండిపడ్డారు.ఇక, తెలంగాణ పట్ల బిజెపికి ఎందుకింత కక్ష అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 మంది బిజెపి ఎంపిలను తెలంగాణ ప్రజలు గెలిపిస్తే.. తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి ఒక్క రూపాయి తీసుకురావడం లేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రాజెక్టుల నిర్మాణానికి రూ. 1లక్ష 60 వేల కోట్లు కేంద్రం ఇచ్చినప్పుడు, తెలంగాణకు అందులో 1 శాతం కూడా ఎందుకు ఇవ్వడం లేదని హరీష్ రావు ప్రశ్నించారు.

# కశ్మీర్ విద్యార్థులు నేరస్థులా?



ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన మారణకాండను యావద్దేశం గర్హించింది. పర్యాటకులు ఏ మతం వారో పట్టిపట్టి ఆరా తీసి ఉగ్రవాదులు కాల్పులు జరపడం దేశం మొత్తం ముక్తకంఠంతో ఖండించింది. ఇప్పుడు అదే రీతిలో కశ్మీర్‌లోయ కాకుండా బయట ఉత్తరాది ప్రాంతాల్లో కశ్మీరీలపై దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోంది. కశ్మీరీ అయితే చాలు వారి దాడులకు బలైనట్టే. ఈ దాడులకు పాల్పడుతున్న వారికి ఉగ్రవాదులకు తేడా ఏం లేదు. పహల్గాం ఉగ్రదాడితో ఎలాంటి సంబంధం లేకపోయినా, విద్యార్థులను, వ్యాపారులను నేరస్థులుగా ఇతర ప్రాంతాల్లో అనుమానించడం, దాడులు చేయడం తరచుగా జరుగుతున్నాయి. పహల్గాం సంఘటన జరిగిన ఆరురోజుల్లోనే ఈవిధంగా దేశం మొత్తం 17 సంఘటనలు జరిగాయి. ఎక్కువగా మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టడానికి జరుగుతున్న ప్రయత్నాల్లో ఒక వర్గానికి చెందిన మితవాద వర్గాల దురుసుతనమే ఈ సంఘటనల వెనుక కనిపిస్తోంది. పంజాబ్‌లో కశ్మీర్ విద్యార్థులను క్యాంపస్‌లోనే కర్రలతో, పదునైన ఆయుధాలతో దాడి చేశారు. ఉత్తరాఖండ్‌లో కాలేజీలనుంచి వెళ్లిపోవాలని బెదిరించారు. ఢిల్లీలో జామియా, మిలియా ఇస్లామియా విద్యార్థిపై దౌర్జన్యం చేశారు. హిమాచల్‌ప్రదేశ్, ముస్సోరీలో కశ్మీరీ శాలువాలు విక్రయించే వ్యాపారులపై దాడులు జరిగాయి. కశ్మీర్‌లో ఏదైనా హింస జరిగితే కశ్మీరీలంతా అనుమానితులవుతుండడం పరిపాటిగా సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి బాధాకరమైన వాస్తవాన్ని వెల్లడించింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న కశ్మీర్ విద్యార్థులకు భద్రత గాలిలో దీపంలా తయారైంది. దేశంలో వీరికి భద్రత కల్పించే పటిష్టమైన, వ్యవస్థాపరమైన యంత్రాంగం లేదు. అలాగని వారి భద్రతను ప్రజల భావోద్వేగాలతో మారుతున్న అభిప్రాయాలకు విడిచిపెట్టకూడదు. పహల్గాం వంటి దాడులకు పాల్పడే ముష్కరుల లక్ష్యం కేవలం చంపడమే కాదు, సమాజాన్ని చీల్చడం, ప్రజల్లో నమ్మకాన్ని పోగొట్టడం, సామాజిక సామరస్యాన్ని విచ్ఛిన్నం చేయడం, సామాజిక వర్గాల్లో అనుమానాలను ప్రేరేపించడం. ఈ నేపథ్యంలో మనం స్పష్టంగా తెలుసుకోవలసింది కశ్మీరీ విద్యార్థులను హింసించడం దేశభక్తిలో భాగం కాదు. దేశాన్ని అంతర్గతంగా చీల్చాలనుకుంటున్న వారికి విద్యార్థులను దాసోహం చేయడమే అవుతుంది. ఈ హింసాకాండలు కొత్తేమీ కావు. కశ్మీర్ లోయలో ఏదైనా హింసాత్మక సంఘటన జరిగినా లేదా సైనికులు ముష్కరులకు బలైపోయినా, కశ్మీరీ విద్యార్థులకే తరచుగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. చాలా మంది విద్యార్థులు పేదరికంతోను, సంఘర్షణలతోను సతమతమవుతున్నా ఉన్నత చదువుల ద్వారా చక్కని భవిష్యత్ కోసం నిరీక్షిస్తున్నారు. వీరికి అన్ని విధాలా సహకారం అందడానికి బదులు కేవలం కశ్మీరీ అయినందున నేరస్థులుగా అనుమానించడం శోచనీయం. యూనివర్శిటీలు, ఇతర విద్యాసంస్థలు వీరిని పీడించే బందిఖానాలుగా మారుతుంటే పాలనా యంత్రాంగాలు పట్టించుకోవడం లేదు. కాలేజీ నిర్వాహకులు, చట్టాలు, పౌరసమాజం వారిని దేశసంక్షోభ సమయాల్లో బలిపశువులు కాకుండా చూడాలి. వారి ఫిర్యాదులను పరిష్కరించే అధికారులను నియమించాలి. వివక్షకు తావు లేని విధానాలు అమలు చేయాలి. స్థానిక పోలీస్‌ల సహకారంతో వారికి మూకుమ్మడి దాడులనుంచి రక్షణ కల్పించాలి. విధానాలకు అతీతంగా వారి మానసిక క్షోభను నివారించే ప్రయత్నం చేయాలి. క్లిష్ట పరిస్థితుల్లో ఈ విద్యార్థులు తీవ్ర ఆవేదనకు, మానసిక నైరాశ్యానికి గురవుతున్నారు. దేశం పట్ల వారు తమ విధేయతను నిరూపించుకునేలా అవకాశం కల్పించాలి. దేశంలోని మరే ఇతర విద్యార్థి వర్గాలకు ఇలాంటి దుస్సంఘటనలు ఎదురు కాకుండా చూడాలి. ఇలాంటి చర్యలు తీసుకోకుంటే విద్యార్థుల్లో భయం పెరిగి, తమ గుర్తింపు ఎవరికీ తెలియకుండా కాలేజీ క్యాంపస్‌ల్లో దాక్కొనే పరిస్థితి ఏర్పడుతుంది. తమ బాధలు ఎవరికీ చెప్పుకోలేక సుదీర్ఘకాల ఆందోళనలో మగ్గిపోవలసి వస్తుంది. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది జ్ఞాపకాలను నిజంగా మనం మన్నించాలనుకుంటే మతపరమైన ప్రతీకార ఉచ్చులో మనం ఇరుక్కోకూడదు. సంస్థాగత సంకల్పానికి మనం స్పందించాలి. అంతర్గతంగా సాగుతున్న ఈ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలి. క్లిష్టపరిస్థితుల్లో కశ్మీరీ విద్యార్థులకు ఎక్కడా, ఏ విద్యాసంస్థల్లోనూ వేధింపులు, బెదిరింపులు, దాడులు ఎదురు కాకుండా ఒక జాతీయ స్థాయి విద్యావిధానాన్ని అమలు చేయడం తప్పనిసరి. సామాజిక, సామరస్య వాతావరణాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఒక హింసాత్మక సంఘటన చాలన్న ముష్కరుల జోస్యానికి అవకాశం ఇవ్వరాదు. హింసకు మన సమాధానం ఐక్యత తప్ప పగ, ప్రతీకారం కారాదు. మనబలం కరుణే తప్ప ప్రతిదాడి కారాదు. కశ్మీరీ విద్యార్థులు కోరుకునేది మన నుంచి అనుమానం కాదు, మనం అందించే సంఘీభావం. ఇప్పుడు మనకు కావలసింది కశ్మీరీ విద్యార్థులకు పటిష్టమైన భద్రతా చర్యలు కల్పించడం. అమాయకులైన యువత నేరారోపణకు బలికాకుండా వారిని రక్షించుకోవడానికి మనం కృతనిశ్చయులమై ఉండాలి. పహల్గాం దాడి సమయంలో వివిధ ప్రాంతాల పర్యాటకులను కులమతాలకు అతీతంగా ఆదరించి అక్కున చేర్చుకున్నది కశ్మీర్ ముస్లింలే అన్న వాస్తవాలను మరిచిపోరాదు. బాధితులకు ఆపన్నహస్తం అందించిన కశ్మీర్ లోయపైన, అక్కడి ప్రజలపైన, విద్యార్థులపైన ఎక్కడైనా వివక్ష చూపించడమంటే మనకు మనం శత్రువులం కావడమే.

# అమెరికా ప్రతిష్టకే తీరని నష్టం



ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్శిటీలో విద్యార్థుల ప్రవేశాన్ని ట్రంప్ ప్రభుత్వం నిషేధించడం అక్కడ ప్రస్తుతం చదువుతున్న వేలాది మంది విదేశీ విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్ నగరాల్లో ఉన్న క్యాంపస్‌ల్లో 6800 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తోంది. దాదాపు 100కు పైగా దేశాల నుంచి విద్యార్థులు ఇక్కడ ఏటా ప్రవేశం పొందుతున్నారు. ప్రస్తుతం హార్వర్డ్ యూనివర్శిటీలో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన మొత్తం 10,158 మంది విదేశీ విద్యార్థులు చదువుతున్నారు. 202425 విద్యా సంవత్సరంలో ఈ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని విద్యాసంస్థల్లో కలిపి 788 మంది భారతీయ విద్యార్థులు నమోదయ్యారు. ప్రస్తుతం ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఈ విద్యాసంవత్సరం తరువాత ఇతర విశ్వవిద్యాలయాలకు బదిలీ కావలసిన గందరగోళ పరిస్థితి ఏర్పడింది. లేకుంటే వారు చట్టబద్ధతను కోల్పోయే ప్రమాదం తప్పదు. అయితే తాము విధించిన ఆరు షరతులకు యూనివర్శిటీ అంగీకరిస్తే విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని యథాతథంగా కొనసాగించవచ్చని ట్రంప్ సర్కారు మెలిక పెట్టింది. ట్రంప్ ఆదేశాలను సవాలు చేస్తూ హార్వర్డ్ యూనివర్శిటీ ఫెడరల్ కోర్టులో దావా వేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన బోస్టన్‌లోని యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి అల్లిసన్ బుర్రోగ్స్ శుక్రవారం ట్రంప్ యంత్రాంగం జారీ చేసిన నిషేధాజ్ఞలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఏదెలాగైనా హార్వర్డ్ యూనివర్శిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశానికి ఇక వీలు లేనట్టే. ప్రస్తుతం అక్కడ చదువుతున్న విదేశీ విద్యార్థులు వేరే యూనివర్శిటీకి బదిలీ కావాలి. లేకుంటే వారిని అక్రమ ప్రవాసులుగా పరిగణించాల్సి వస్తుందని అమెరికా అంతర్గత భద్రతా విభాగం హెచ్చరిస్తోంది. ట్రంప్ సర్కారు ఉత్తర్వుల ప్రకారం స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (ఎస్‌ఇవిపి) సర్టిఫికేషన్ రద్దు చేయడంతో ఎఫ్1 లేదా జే1 వీసా కింద విదేశీ విద్యార్థులకు ఈ యూనివర్శిటీలో ప్రవేశార్హత ఉండదు. ట్రంప్ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. 140 పైచిలుకు దేశాలనుంచి వచ్చే విద్యార్థులు, మేధావులకు, బోధకులకు ఆతిథ్యమిచ్చే సామర్థ్యం హార్వర్డ్ యూనివర్శిటీకి ఉందని, దీన్ని సజావుగా కొనసాగించడానికి తాము కట్టుబడి ఉన్నామని హార్వర్డ్ ప్రతినిధ జాసన్‌న్యూటన్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ విదేశీ ప్రతిభావంతులు యూనివర్శిటీని, దేశాన్ని సుసంపన్నం చేస్తున్నారని ఉదహరించారు. భారత విద్యార్థుల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఏటా ఏకంగా 900 కోట్ల డాలర్ల మేరకు ఆదాయం సమకూరుతోందని మాజీ అధ్యక్షుడు జో బైడెన్ విద్యా సలహాదారు అజయ్ భుటోరియా గుర్తు చేశారు. ఇన్నోవేషన్, టెక్నాలజీ, వైద్య తదితర రంగాల్లో అమెరికా అగ్రస్థానంలో ఉండటం వెనుక భారత విద్యార్థుల కృషి ఎనలేనిదన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు రెడ్‌కార్పెట్ పరిచేందుకు బ్రిటన్, కెనడా దేశాలు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హాంగ్‌కాంగ్‌లోని ఒక విశ్వవిద్యాలయం.. హార్వర్డ్‌లో తదుపరి విద్యాసంవత్సరం కొనసాగించలేని విద్యార్థుల కోసం హాంగ్‌కాంగ్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయం చేస్తామని తెలియజేసింది. హార్వర్డ్ వర్శిటీ విదేశీ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం నిషేధం ప్రకటించడంపై చైనా తీవ్రంగా విమర్శలు చేసిన వెంటనే హాంకాంగ్ యూనివర్శిటీ ఈ అవకాశాన్ని ప్రకటించడం గమనార్హం. ప్రస్తుతం హార్వర్డ్‌లోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 1000 కంటే ఎక్కువ సంఖ్యలో చైనా విద్యార్థులు చదువుతున్నారు. హార్వర్డ్ క్యాంపస్‌లో గత సంవత్సరం చైనీస్ పారామిలిటరీ గ్రూప్ సభ్యులకు శిక్షణ ఇచ్చారని అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆరోపించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలాగే అమెరికా వ్యతిరేక, ఉగ్రవాద సమర్థకులు యూదు విద్యార్థులను వేధించడం, దాడి చేయడానికి హార్వర్డ్ క్యాంపస్‌లో అనుమతించడం జరిగాయని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. మొత్తం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రాచీన ప్రఖ్యాత విద్యాసంస్థ హార్వర్డ్‌ను చిక్కుల్లో పెడుతున్నారు. యూనివర్శిటీకి మంజూరయ్యే కొన్ని మిలియన్ల డాలర్ల నిధులను గ్రాంట్లను స్తంభింప చేశారు. ప్రపంచం మొత్తం మీద అత్యంత ప్రతిభావంతులను హార్వర్డ్ యూనివర్శిటీ ఆకర్షిస్తోంది. వారు నచ్చి ఎంచుకున్న ఆయా రంగాల్లో ఆరితేరేలా శిక్షణ కల్పిస్తోంది. ఉదార వాదానికి, విజ్ఞాన సృష్టికి, ప్రపంచీకరణను ముందుకు తీసుకు వెళ్లడానికి దోహదం చేస్తోంది. కానీ ఈ యూనివర్శిటీలో మైనారిటీలకు, ముఖ్యంగా ఆఫ్రికన్ అమెరికన్లకు ప్రవేశం లేకుండా నిరోధించే పోకడలు కనిపిస్తున్నాయి. హార్వర్డ్ యూనివర్శిటీ విదేశీ విద్యార్థుల విరాళాలు, ఫీజుల పైనే ఎక్కువగా ఆధారపడుతోందని, వారికి విశేషాధికారాల వీసాలను కల్పిస్తోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ట్రంప్ ఉత్తర్వులకు కోర్టులు తాత్కాలికంగా బ్రేకు వేసినప్పటికీ, ఇప్పుడు జరిగిన నష్టం కేవలం హార్వర్డ్ వర్శిటీకే కాదు, అమెరికా ఉన్నత విద్యాసంస్థల ప్రతిష్టకు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు తీరని నష్టం ఏర్పడింది.

# ప్రగతి స్వరానికి పురస్కారం




కన్నడ కథా రచయిత్రి బాను ముస్తాక్‌కు ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ బుకర్ సాహిత్య పురస్కారం లభించటం సంతోషదాయకం. మతపరంగా మహిళలపై కనపడేవిధంగానూ, కనపడకుండానూ సాగే అణచివేత, వివక్షలపై ఆలోచింపచేసే విధంగా రాసిన చిన్ని కథలకు ఈ బహుమతి రావడం ప్రగతి స్వరానికి పట్టాభిషేకం. భారతీయ సాహిత్యకారులకు ఈ అవార్డు రావడం ఇది రెండోసారి. మూడేళ్ల క్రితం గీతాంజలి శ్రీ రచించిన 'ది టూంబ్ సాండ్'కు బుకర్ పురస్కారం వచ్చింది. అణచివేతను స్వయంగా అనుభవించి, అధిగమించి ఆ గాయాల నుంచి తనను తాను రూపుదిద్దుకున్న బాను ముస్తాక్ రచయిత్రి మాత్రమే కాదుబీ న్యాయవాది, సామాజిక కార్యకర్త కూడా. ఎందరో బాధితులకు బాసటగా నిలుస్తున్న బాను సృజియించిన వాస్తవిక కథలకు పురస్కారం లభించటం ద్వారా ఆమె లేవనెత్తిన సమస్యల పైనా ప్రపంచ దృష్టి పడుతుంది. పురుషాధిపత్యం, మత మౌఢ్యం మహిళల అభ్యున్నతికి అడుగడుగునా ఎలా అడ్డు పడతాయో, ధిక్కరించి ముందడుగు వేసినప్పుడు అవి ఎలా ప్రవర్తిస్తాయో ఆమె కథలు కళ్లకు కట్టేలా చెబుతాయి. కర్ణాటకలోని హాసన్ పట్టణంలో నివసించే 77 ఏళ్ల బాను ముస్తాక్ తన జీవితంలో అడుగడుగునా వివక్షను, వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. మత ఛాందసవాదుల తిట్లకు, వెలివేతకు, దాడులకు గురయ్యారు. అయినా సరే ఆమె ఎక్కడా ఎప్పుడూ ధైర్యాన్ని కోల్పోలేదు. తండ్రి, భర్త ఇచ్చిన మద్దతుతో వాటిని గట్టిగా ఎదుర్కొని, జర్నలిస్టుగా, రచయిత్రిగా, న్యాయవాదిగా, హక్కుల కార్యకర్తగా నిలదొక్కుకున్నారు. ప్రతి సందర్భంలోనూ అస్తవ్యస్తతని, అసమానత్వాన్ని ప్రశ్నించటమే తన వ్యక్తిత్వంగా మలచుకున్నారు. ఆ విధంగా ప్రగతిశీల భావాలకు, ఉద్యమాలకు దగ్గరయ్యారు. నిజ అనుభవాల ప్రేరణతోనే కథలు, కవితలు, నవలలు రాశారు. కర్ణాటక సాహిత్య అకాడెమీ, దాన చింతామణి అత్తిమబ్బె వంటి పురస్కారాలను పొందారు. 1990 - 2023 మధ్య రాసిన 'హసీనా - ఇతర కథలు' అన్న 12 కథల సంపుటినే మరొక రచయిత్రి దీపా భస్తీ 'హార్ట్ ల్యాంప్' పేరిట ఆంగ్లంలోకి అనువదించి, ఇంగ్లాండులో ప్రచురించారు. ఆ పుస్తకమే 13 గ్రంథాల లాంగ్‌లిస్టుని, ఆరు ఎంపికల షార్ట్‌లిస్టుని దాటి, ఈ ఏడాది బుకర్ పురస్కారాన్ని గెలుచుకొంది. ఈ బహుమతి కింద లభించే రూ.57 లక్షలను రచయిత్రి, అనువాదకురాలికి చెరో సగం మంగళవారం రాత్రి లండన్‌లో ప్రదానం చేశారు. 'మహిళల జీవన సంఘర్షణలను 'హార్ట్‌ల్యాంప్' కథలు పరిశీలనాత్మకంగా విశ్లేషించాయి.' అని బుకర్ ప్రైజ్ జ్యూరీ పేర్కొంది. 1969లో ప్రారంభించిన ఈ అవార్డులను తొలుత కామన్వెల్త్ దేశాల రచయితలు ఇంగ్లీషులో రాసిన ఫిక్షన్‌కే ఇచ్చేవారు. తరువాతి కాలంలో పురస్కార నగదును, దేశాల విస్తృతిని పెంచుకుంటూ వచ్చారు. 2016 నుంచి ఇంటర్నేషనల్ బుకర్ పేరుతో అన్ని దేశాల రచయితలకు దీనిని వర్తింపచేస్తున్నారు. 'రచనలు ఇంగ్లీషులో ఉండాలి, ఇంగ్లాండు లేదా ఐర్లాండులో మాత్రమే ప్రచురించాలి' అన్న నిబంధన మాత్రం కొనసాగుతోంది. రచన షార్ట్‌లిస్టులోకి వెళ్లినా, సర్వ ప్రథమంగా నిలిచి పురస్కారం పొందినా - ప్రకటించిన మొత్తాన్ని మూల రచయితకు, అనువాదకులకూ సమంగా పంచుతారు. "ప్రపంచంలో ఎవరు, ఎక్కడ, ఎలాంటి సమాజంలో నివసిస్తున్నా మానవ సంవేదనలన్నీ ఒకటే! వాటిని పంచుకోవటం, సహానుభూతి చెందటం సాహిత్యం ద్వారానే సాధ్యమవుతుంది. ఈ పురస్కారం విశ్వ సాహిత్యపు కిటికీలను తెరుస్తుంది." అంటారు బుకర్ ఫౌండేషన్ నిర్వాహకులు. బాను కథల స్వరాన్ని విన్నప్పుడు ప్రపంచంలోని వివిధ సమాజాలపై వివక్షతో కూడిన మతాల పర్యవేక్షణ, ఆధిపత్య ధోరణి పాఠకుల హృదయాలపై కదలాడి తీరతాయి. బుకర్ పురస్కారం పొందటం ద్వారా ఆమె కథలు అంతర్జాతీయ సమాజానికి దగ్గరవుతాయి. అంతరాలను, అసమానతలను ప్రశ్నించే అక్షర స్వరాలకు సంఘీభావాన్ని, సహానుభూతిని సమకూర్చుతాయి. ఎక్కడి అనుభవాన్నయినా ఇక్కడి సంవేదనలతో అనుసంధానించటమే విశ్వ సాహిత్యపు లక్షణం. ఎక్కడెక్కడి మనుషులతోనైనా సుహృద్భావ సంబంధాన్ని, మానవీయ అనుబంధాన్ని కలిగించటమే సాహిత్య ప్రయోజనం, పరమార్థం!

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com